www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 28 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 32 , పేజీలు : 12 వెల:రూ.5/-



**జిల్లా ఇన్చార్జి మంత్రి తో కలసి రిమ్స్ ను సందర్శించిన ఎంపి జి. నగేష్. ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 27:** శుక్రవారం రోజున ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారితో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాల (RIMS )ను మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలించారు. రిమ్స్ లోని పలు వార్డుల్లో సందర్శించి ఆసుపత్రికి కావలసిన మౌలిక

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

- **ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**



**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

- **అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ**
- **వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ,జూన్27( వెలుతురు):** ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి

## 'కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాల సాకుతో ఎమర్జెన్సీ విధించారు

- **సీఎం రేవంత్ ఢిల్లీకి సామంతలా వ్యవహరిస్తున్నారు**
- **తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టుపెట్టారు**
- **బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**




**నిజామాబాద్ వెలుతురు జూన్ 27:** కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో సాకుతో దేశంలో ఎమర్జెన్సీని విధించారని, దీనికి కారణం యుద్ధమో, తిరుగుబాటో కారణం కాదని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన ఎన్నిక రద్దయిన తర్వాత అధికారాన్ని నిలబెట్టుకోవాలన్న ఆరాటంతో ఈ ఎమర్జెన్సీని విధించారని బీజేఎల్పీ


# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- **50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం,150 పడకల ఆసుపత్రి & హుస్నాబాద్ కొత్తపల్లి నాలుగు వరుసల రహదారి కి శంకుస్థాపన**
- **హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ మంజూరు చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**
- **హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్న మంత్రులు..**

**హుస్నాబాద్ వెలుతురు జూన్ 27:** హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గ చిరకాల స్వప్నం అయిన 50 సీట్లు తో కూడిన



మెడికల్ పీజీ సెంటర్ ను మంత్రి దామోదర రాజనర్సింహ మంజూరు చేశారు. హుస్నాబాద్ కి పీజీ మెడికల్ సెంటర్ మంజూరు పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీజీ మెడికల్ సెంటర్ వల్ల హుస్నాబాద్ హాస్పిటల్ హబ్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అంతకుముందు హుస్నాబాద్ నియోజకవర్గం బస్వాపూర్ గ్రామానికి చేరుకున్న మంత్రులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఘన స్వాగతం పలికారు. బస్వాపూర్ నుండి హుస్నాబాద్ వరకు 15 కిలోమీటర్ల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆద్యంతం జరిగిన ర్యాలీ మంత్రుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుస్నాబాద్ వీధుల గుండా సాగిన




ర్యాలీ హస్పిటల్ వరకు జరిగింది. హుస్నాబాద్ లో 82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ప్రభుత్వం వైద్యశాల కు మంత్రులు శంకుస్థాపన చేశారు.అనంతరం 11.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్ , ఐసీయూ, ఎన్ బిఎస్ యూ, ఓపీ బ్లాక్, పోస్ట్ నెటల్ వార్డు, ఫార్మసీ , ల్యాబ్ ,ప్రసూతి విభాగాలకు ప్రారంభించారు.77.20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు ఉన్న

## అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చండీఘడ్ వెళ్లాల్సి రావడంతో అందుకే రాలేకపోయా....

- **ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందనలు**
- **పార్లమెంట్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తున్నా**
- **నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రులకు ధన్యవాదాలు**
- **కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**చండీఘడ్ వెలుతురు జూన్ 27:** కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకున్న డబుల్ రోడ్డును రూ.77.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫోర్ లేన్ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంతోపాటు హుస్నాబాద్ లో 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, 50 పడకల మాతాశిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభానికి



## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

### ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్



**న్యూఢిల్లీ,జూన్27( వెలుతురు):** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

### జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన



ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

- **మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**



**ములుగు,జూన్27( వెలుతురు):** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

- **టూరిజానికే అతిపెద్ద భవిష్యత్**
- **పర్యాటకంగా ఎపిని అభివృద్ధి చేస్తా**
- **సిఎం చంద్రబాబు నాయుడు**

**విజయవాడ,జూన్27( వెలుతురు):** ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్




చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు.



## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

- **వీరి సమస్యలపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం**
- **మాజీమంత్రి హరీష్ రావు విమర్శ**

**సంగారెడ్డి,జూన్27( వెలుతురు):** ఆటో కార్మికుల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు శుక్రవారం హరీష్‌రావును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ జీవితాలు దయనీయంగా మారాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాడాలని వారు

## నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

- **అభివృద్ధిలో ఆయో విజనరీ నేత**
- **సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం**
- **ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా**
- **బాబా రాందేవ్ వెల్లడి**

**విజయవాడ,జూన్27( వెలుతురు):** సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి




## మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట

- **జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ**
- **తొందపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం**

**అమరావతి,జూన్27( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో



https://epaper.velthuru.com



వెలుతురు

### జిల్లా ఇన్చార్జి మంత్రి తో కలసి రిమ్స్ ను సందర్శించిన ఎంపి జి. నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

సదుపాయాలను పరిశీలించారు డాక్టర్లతో మాట్లాడి సమస్యలపై చర్చించారు. వారితో జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా, జిల్లా ఎస్పీ, రిమ్స్ డైరెక్టర్, జిల్లా వైద్యాధికారి స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 'కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాల సాకుతో ఎమర్జెన్సీ విధించారు

నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ చీకటి అధ్యాయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామిక సంస్థలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. ఆ సమయంలో పత్రిక స్వేచ్ఛను, న్యాయాన్ని, పౌరుల హక్కులను సైతం అణచివేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తమ అధికారానికి ముప్పు వాటిల్లినప్పుడల్లా రాజ్యాంగానికి, జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించడంలో వెనుకాడదని స్పష్టం అవుతోందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఆర్టికల్ 352 దుర్వినియోగంతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచారు. పార్లమెంటును, న్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. కేవలం ఒక వ్యక్తి అధికారం కోల్పోతాననే భయంతో యావత్ దేశాన్ని అంధకారంలో పెట్టారని అన్నారు. 50 ఏళ్ల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అదే తీరును కొనసాగించడం సరికాదన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇదే తరహా పాలన కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో సైతం సీఎం రేవంత్ డిల్లీలోని కాంగ్రెస్ నాయకులకు సామంతలా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, నిజామాబాద్ జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చండీఘడ్ వెళ్లాల్సి రావడంతో అందుకే రాలేకపోయా....

రావాల్సిందిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చండీఘడ్ వెళ్లాల్సి రావడంతో ఆయా కార్యక్రమాల ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయానని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షాన తనను ఆహ్వానించిన పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక అభినందలు తెలిపారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి విచ్చేసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహలకు ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి పనిచేస్తున్నట్లు బండి సంజయ్ పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న తాను కరీంనగర్ పార్లమెంట్ ప్రజల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా క్రుషి చేస్తున్నానని, అందులో భాగంగా కేంద్రం నుండి నిధులు తీసుకొస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సైతం రాష్ట్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి తమ వంతు క్రుషి చేయాలని కోరారు.

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల

కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్‌ఎస్‌ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్‌ఎస్‌ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జర్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

రెండు వరుసల రహదారి ని నాలుగు వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు (ప్యాకేజీ -2) కు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ లు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిరకాలంగా ఎదురు చూస్తున్న హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కేబినెట్ మంత్రుల సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి చేసుకుంటున్నామని శాతవాహన యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజి తరగతులు హుస్నాబాద్ లో ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతున్న సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేశారు.82.00 కోట్ల రూపాయలతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి,77.20 కోట్ల రూపాయలతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రెండు



వరుసల రహదారుల నుండి నాలుగు వరుసల రహదారి కి ఫేజ్ 2 కు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. నూతనంగా 11.50 కోట్ల రూపాయలు తో నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. తనని గెలిపించిన హుస్నాబాద్ గౌరవాన్ని పెంచుతున్నాని హుస్నాబాద్ ను అభివృద్ధి లో అన్ని రంగాల్లో ముందుంచుతానన్నారు. హుస్నాబాద్ కి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజినీరింగ్ కాలేజీ ,టూరిజ్ ప్రాజెక్ట్ లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ హుస్నాబాద్ కు 50 సీట్ల మెడికల్ పీజీ సెంటర్ ను ప్రకటించారు.తెలంగాణ గొంతు తెలంగాణ హక్కును పార్లమెంట్ లో యావత్ దేశానికి వినిపించిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.గత 16 నెలల్లో హుస్నాబాద్ అభివృద్ధి ను చూస్తే పొన్నం ప్రభాకర్ ఏ ఒక్క శాఖ ను వదలరు.. నా హుస్నాబాద్ అని అభివృద్ధి నీ ఇక్కడికి తీసుకొస్తారనీ తెలిపారు.నా ప్రజల ఆరోగ్యం నా బాధ్యత నా ప్రభుత్వం బాధ్యత అని ఇక్కడికి పొన్నం ప్రభాకర్ హాస్పిటల్ తెచ్చారన్నారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యా,



వైద్యం,నైపుణ్యం ఉండాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం లో 16 నర్సింగ్ కాలేజీలు మంజూరు చేశామని అంతర్జాతీయ స్థాయిలో మన ఆడ బిడ్డలు నర్స్ లు ,డాక్టర్ లు ఉండాలని కోరుకున్నారు.ఒకప్పుడు హుస్నాబాద్ నక్సల్ ప్రాంతం ,కమ్యూనిస్ట్ ప్రాంతం కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రాంతంగా మారిందని తెలిపారు.గత 50 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెరగలేదు..కానీ ఇప్పుడు అదనంగా మాత శిశు హాస్పిటల్ లో కలిసి 250 పడకలు వచ్చాయనీ హుస్నాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం నుండి ఆర్థిక విధ్వంసం ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నామని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకుపోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేసిందని 40 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాలో వేసిందని పేర్కొన్నారు.



నెల రోజుల్లో సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి చేత ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతులు ఆర్థికంగా స్థిరత్వం ఉంటుందని తెలిపారు.తెలంగాణ భూములు ఎడారి భూములు కాదని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి గా అభివర్ణించారు.హార్టికల్చర్ పంటలు పండించాలని ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.77 కోట్ల తో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు ఫేజ్ 2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. సుందరగిరి నుండి కొత్తపల్లి వరకు 80 కోట్లతో నాలుగు వరుసల రహదారి కి వారం రోజుల్లో మంజూరు అవుతుందని ,దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేసి త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము తమంత అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ హేమావతి ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు




మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానికి, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సిలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్సీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హార్సిలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఏపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హార్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

కమ్యూనిజం.. సోషలిజం.. క్యాప్టిలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నలాజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జిఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ దూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు

కోరారు. సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. అవి ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలేనని మండపడ్డారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12,000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని, ఇప్పుడు ఆటో కార్మికుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. ఆటో కార్మికులు తమ ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని హరీష్‌రావు అన్నారు. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆటో కార్మికులు తమ కుటుంబాల పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఆటో కార్మికుల పక్షాన బీఆర్‌ఎస్ మాట్లాడిందని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా ఉంటారని హరీష్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేసి, ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాది రూ.12 వేల చొప్పున రెండేళ్లుగా ఒక్కో ఆటో కార్మికుడికి బాకీపడిన రూ.24 వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట

నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది.

పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు.

కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..

వెలుతురు

# "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" భావనకు ప్రతిరూపం చండీఘడ్

**అభివృద్ధి, పారదర్శకత, భద్రత రంగాల్లో ముందడుగు**

**కేంద్ర పథకాల అమలుతో ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పులు**

**భారత న్యాయ, నాగరిక, సాక్ష్య చట్టాలను మొట్టమొదట పూర్తిగా అమలు చేసిన ఘనత చండీఘడ్ దే**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**చండీఘడ్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభించిన కేంద్ర మంత్రి**





**చండీఘడ్ వెలుతురు జూన్ 27:** "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" భావనకు ప్రతిరూపంగా చండీఘడ్ నిలుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, భద్రత రంగాల్లో చండీఘడ్ ఎంతో ముందడుగు వేస్తోందన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రోడ్లు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మోడరనైజేషన్, డిజిటల్ గవర్నెన్స్, ఈజ్ ఆఫ్ లివింగ్, హరిత భారత్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి కార్యక్రమాల అమలు ఫలితంగా ఇక్కడి ప్రజల జీవితాల్లో చాలా స్పష్టమైన మార్పులు కన్పిస్తున్నాయని తెలిపారు. భారత న్యాయ సంహిత, భారత నాగరిక రక్షణ సంహిత, భారత సాక్ష్య చట్టాలను మొట్టమొదటగా పూర్తిగా అమలు చేసిన ఘనత చండీఘడ్ కే దక్కుతుందన్నారు. చండీగఢ్‌లో శుక్రవారం రోజున వివిధ ప్రాజెక్టులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. సెక్టర్-50 కమర్స్ కళాశాల హాస్టల్ తోపాటు, ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాల సముదాయాల విస్తరణ, సెక్టర్-46 పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ లో ఐటీ బ్లాక్ నిర్మాణాలు కేంద్ర మంత్రి ప్రారంభించిన వాటిలో ఉన్నాయి. ధనాస్ లోని చండీగఢ్ పోలీస్ కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మించిన 144 నివాస గృహాలను బండి సంజయ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చండీఘడ్ మేయర్ హర్ ప్రీత్ కౌర్ బబ్లా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ వర్మ, డీజీపీ పుష్పేంద్ర కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి డిప్రవ్ లాక్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా సత్యపాల్ జైన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్ మెంట్ కార్యదర్శి సౌరభ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. అనంతరం బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు శుభ్రత, పర్యావరణం, సుందరమైన నిర్మాణ వ్యవస్థ, శాంతియుత జీవనశైలిలో చండీఘడ్ ఎంతో ప్రఖ్యాతి గాంచింది. "సిటీ బ్యూటిఫుల్" గా పేరుగాంచిన చండీగఢ్ కు రావడం చాలా ఆనందంగా ఉంది. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్" లో భాగంగా శుక్రవారం రోజున ప్రారంభించిన ప్రాజెక్టులు, భూమిపూజ కార్యక్రమాలు చండీఘడ్ అభివ్రద్ధికే కాకుండా మనదేశ దూరదృష్టిని, సంకల్పాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ అవకాశాన్ని కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలకు ప్రత్యేక ధన్యవాదాలు. వారి నాయకత్వంలో "వికసిత భారత్" దిశగా మనం వేగంగా ముందుకు సాగుతున్నాం. భారత న్యాయ సంహిత, భారత నాగరిక రక్షణ సంహిత, భారత సాక్ష్య చట్టాలను మొట్టమొదటగా పూర్తిగా అమలు చేసిన ఘనత చండీఘడ్ కే దక్కుతుంది. నిజానికి మూడు విప్లవాత్మక న్యాయ చట్టాలు ప్రజల రక్షణను మరింత బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక అడుగు. వీటితోపాటు స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రోడ్లు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ మోడరనైజేషన్, డిజిటల్ గవర్నెన్స్, ఈజ్ ఆఫ్ లివింగ్, హరిత భారత్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి కార్యక్రమాల అమలు ఫలితంగా ప్రజల జీవితాల్లో చాలా స్పష్టమైన మార్పులు కన్పిస్తున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధైర్యవంతమైన నాయకత్వం, పరిపాలనా దృష్టితో అభివృద్ధి, పారదర్శకత, భద్రత రంగాల్లో చండీగఢ్ వంటి నగరాలు ఎంతో ముందుకు సాగుతున్నాయి. "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" భావన అమిత్ షా నాయకత్వంలో వాస్తవ రూపం దాలుస్తోంది. చండీగఢ్ గవర్నర్ గులాబ్ చంద్ర కటారియా నాయకత్వంలో చండీగఢ్ అభివృద్ధి కొత్త దిశలో సాగుతోంది. 2 దశాబ్దాల అనంతరం విద్యాశాఖలో 700 మంది ఉపాధ్యాయులను నియమించడం అభినందనీయం. ఇవాళ ప్రారంభించిన ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, భద్రత, వసతి సౌకర్యాలతోపాట విద్యా ప్రమాణాల మెరుగుపడతాయి. సెక్టర్-46 పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్ లోని ఐటీ బ్లాక్ నిర్మాణం ప్రారంభం సందర్భంగా విద్యార్థులను టెక్నాలజీ పరంగా తీర్చిదిద్దే అవకాశం లభిస్తోంది. చండీగఢ్ పోలీస్ కాంప్లెక్స్ నూతన గృహాల ప్రారంభంతో పోలీసుల స్థిరత్వానికి, ప్రేరణకు దోహదపడుతుంది. పర్యావరణ భద్రత రంగంలో చండీగఢ్ అగ్రగామిగా నిలుస్తోంది. 2025 లక్ష్యానికి ముందే 100 శాతం రూఫ్‌టాప్ సోలార్ శక్తి సాధించడం సంతోషంగా ఉంది. అట్లాగే మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నియంత్రణ, మహిళా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ రంగాల్లో చక్కటి ఫలితాలు చూపుతున్న చండీగఢ్ పోలీసులకు నా ప్రత్యేక అభినందనలు. చండీగఢ్ శాంతిభద్రతలు, విపత్తు నిర్వహణ, సైబర్ భద్రతను బలోపేతం చేయడంలో మేము కట్టుబడి ఉన్నాం. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చండీగఢ్ అభివృద్ధికి అవసరమైన మద్దతు, సలహాలు, నిధులు అందించడానికి సదా సిద్ధంగా ఉంటుందని భరోసా ఇస్తున్నాం. అంతిమంగా వికసిత్ భారత్ 2047లో భారత్ ను ఆర్థిక ప్రగతిలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతాం. అందులో భాగంగా చండీగఢ్‌ను నాలెడ్జ్ హబ్, వెల్‌నెస్ సిటీ, స్మార్ట్ గవర్నెన్స్ మోడల్ గా తీర్చిదిద్దుతాం. ఈ విషయంలో చొరవ చూపుతున్న అధికారులు, ప్లానర్లు, ఇంజనీర్లు, కార్మికులు, పౌరులకు నా అభినందనలు.





## ఆదిలాబాద్ లో ఎకో టూరిజం అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశం ఉన్నది

- జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 27:** ఆదిలాబాద్ లో ఎకో టూరిజం అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశం ఉందని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం మావల హరితవనంలో మంత్రి మొక్కలు నాటారు. అంతకుముందు టూరిజంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షించారు. టూరిజం అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీఎఫ్ఓ బాజీరావు తదితరులున్నారు

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 27:** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి నిర్వహించిన 5కే రన్‌ను కలెక్టర్ రాజర్శిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ వెడ్మ బొజ్జుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ 5కే రన్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

- జూడాల ప్రకటన

**హైదరాబాద్,జూన్27 ( వెలుతురు):** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్లు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇస్కాన్ టెంపుల్ రథయాత్ర

### పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జగన్నాథ స్వామి వారి రథయాత్రలో ఇస్కాన్ సంస్థ సేవలను ప్రశంసించిన మంత్రి సురేఖ.

ఈ పవిత్రమైన జగన్నాథ రథయాత్ర సందర్భంలో మనం సనాతన ధర్మం మహిమను సాక్షాత్కరించడానికి, మన సంపూర్ణ సంస్కృతిని సంరక్షించడానికి ఇక్కడ సమగ్రంగా కలిశాం

ఈ మహోత్సవాన్ని ప్రపంచం నలుమూలలకు తీసుకెళ్లిన గొప్ప దృష్టిశాలి భక్తివేదాంత స్వామి ప్రభుపాద సేవలు శ్లాఘనీయం

వీరి ఆధ్వర్యంలో 1100 కంటే ఎక్కువ ఇస్కాన్ కేంద్రాలలో రథయాత్రలు ఘనంగా



నిర్వహించబడుతుండటం హర్షణీయం.

ఇస్కాన్ వారు ఇప్పటివరకు వరకు రెండు బిలియన్ కంటే ఎక్కువ ప్రసాదం పిండి వంటలు, భోజనాలను పంపిణీ చేయడం ప్రశంసానీయం

రోజూ పూరిలో, వివిధ ప్రదేశాల్లో కూడా ప్రసాదం అందిస్తూ, భౌతికంగా, ఆధ్యాత్మికంగా సమాజాన్ని ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకెళ్ళుతున్న ఇస్కాన్ వారికి మా ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుంది.

అలాగే ఇటీవల జరిగిన ప్రయాగరాజ్ మహాకుంభ మేళలో ఇస్కాన్ సంస్థ చేసిన పెద్దస్థాయి సేవలు ప్రత్యేకంగా అభినందనీయం.

దేశంలో సనాతన ధర్మాన్ని, మన భారతీయ సంస్కృతిని సంరక్షిస్తూ సమాజానికి ముఖ్యంగా యువతకు దిశానిర్దేశం చేస్తూ అద్భుతమైన సేవ చేస్తున్నది.

ఈక్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం ఇస్కాన్ సేవా కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉందని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి హోదాలో స్పష్టం చేస్తున్న.

అదే ఉద్దేశంతో హైదరాబాద్ నగరం నల్లగండ్లలో 6,000 గజాల స్థలాన్ని ఇస్కాన్ ఆలయం, మెగా కమ్యూనిటీ కిచెన్, గోశాల నిర్మాణం కోసం కేటాయించాం

ఇంకా ఇస్కాన్ సామాజిక, ఆధ్యాత్మిక, సస్టైనబుల్ కార్యకలాపాలలో కూడా చురుకుగా పాల్గొని సమాజానికి ఎంతో ఉపయోగకరంగా మారాలని ఆశిస్తున్న.

హైదరాబాద్ వెలుతురు జూన్ 27:

## నర్మేట లో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ నీ పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ



**నర్మేట వెలుతురు జూన్ 27:** సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో నిర్మిస్తున్న (ఆయిల్ సీడ్) ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ గార్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అదరపు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తయారీ విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున సాగుబాటు చేస్తున్న ఆయిల్ ఫామ్ రైతులకు చేరువ అయ్యేలా ఈ ఫామ్ ఫ్యాక్టరీని త్వరలో రైతులకు అందుబాటులో కీ వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.దమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు మొదటి వారం లోపు ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం నాలుగైదు జిల్లాలకు ఈ ఫ్యాక్టరీ ఉపయోగపడుతుంది గౌరవ ముఖ్యమంత్రి గారి ద్వారా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం అవుతుంది ఇక్కడ రిఫైండ్ అవుతుంది..ఇక్కడి నుండి ప్రొడక్ట్ అవుతుంది జనవరి లో అగ్రిమెంట్ అయింది..తెలంగాణ లో మొదటి రిఫైండ్ ఫ్యాక్టరీ సంవత్సరంనర కాలంలోనే ప్రారంభోత్సవానికి వచ్చింది తెలంగాణ లో గుండెకాయ లాంటి ప్రాంతం ఏ జిల్లా నుండి అయినా ఇక్కడికి ఆయిల్ ఫాం తేవచ్చు.. మూడు నాలుగు సంవత్సరాల్లో అన్ని ఫ్యాక్టరీ లు ప్రారంభం కావాలి 31 జిల్లాలో ఆయిల్ ఫాం సాగు చేయాలి కేంద్రం మీద ఒత్తిడి తీసుకొస్తున్నాం.. కేంద్ర ప్రభుత్వం రైతాంగాన్ని నష్టపరిచే పరిస్థితి మంచిది కాదు త్వరలో దక్షిణ భారత రాష్ట్రాలు ఆయిల్ ఫాం పండించే రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ను కలిసి ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించాలి టన్ను కి 25 వేల మద్దతు ధర ఉండాలి లక్ష కోట్లు పెట్టీ దిగుబడి చేసుకునే బదులు రైతులకు అవగాహన చేయాలి లక్ష కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని నిలిపే శక్తి తెలంగాణ రైతులకు ఉంది దక్షిణ భారత దేశ రైతులు అంటే చిన్నచూపు చూడాల్సిన అవసరం లేదు..

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం

**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

- సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు

**న్యూఢిల్లీ,జూన్27( వెలుతురు):** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

# సంపాదకీయం..

## ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం

### ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

**న్యూఢిల్లీ,జూన్27( వెలుతురు):** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాట్గా÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.






# అన్నపూర్ణ క్యాంటీన్...బిఆర్ఎస్ పథకమా ?

- **ఇప్పడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం**
- **కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు**

**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.






# జగన్నాథ రథయాత్ర సంబరం

- **భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**
- **తీరం వెంట సిసి కెమరాలతో పర్యవేక్షణ**

**పూరి,జూన్27( వెలుతురు):** ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కాగా, రథయాత్రకు ఒక రోజు ముందు వేలాది మంది భక్తులు 'నవయవ్వన దర్శనం' లో పాల్గొన్నారు. దేవతల కళ్లకు రంగులు వేసే 'నేత్రోత్సవం' వీక్షించగలిగారు. రహస్య మందిరంలో15 రోజుల పాటు దేవతలను ఉంచాక ఆచారం ప్రకారం జూన్ 11న భక్తులకు ఈ దర్శనం చేసుకునే అవకాశం లభించింది.



# గుజరాత్ రథయాత్రలో అపశృతి

- **జనసమూహం చూసి ఏనుగు బీభత్సం**
- **జనం పరుగులతో తొక్కిసలాట**

**గాందీనగర్,జూన్27( వెలుతురు):** నేడు జగన్నాథుడి రథయాత్ర ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించు కునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



## ఉత్తరప్రదేశ్ లోని ఇటావా జిల్లాలో యాదవ పురాణ కథ చెప్పే ముకుత్ సింగ్ పై దాడి చేసిన బ్రాహ్మణులను కఠినంగా శిక్షించాలి.

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 27:** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఇటావా జిల్లాలో ఎత్వా గ్రామంలో యాదవ పురాణ కథలు చెపుతున్నాడని ముకుత్ సింగ్ యాదవ్ పై బ్రాహ్మణులు దాడి చేయడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ముకుత్ సింగ్ యాదవ్ అనేక గ్రామాలు తిరుగుతూ ఎత్వా గ్రామంలో భాగవత్ కథలు,దేవుని కథలు,ప్రవచనాలు చెప్పే క్రమంలో అతనిపై బ్రాహ్మణులు దాడి చేయడం దురదృష్టకరమన్నారు.మొదటి రోజు కథ విన్న తర్వాత ముకుత్ సింగ్ యొక్క కులం "యాదవ్" అని తెలియగానే బ్రాహ్మణులు చాలా అవేశంగా ముకుత్ సింగ్ యాదవ్ ను బ్రాహ్మణులు బూతులు తిడుతూ, మొహం పై చెప్పులతో ,బూట్లు తెగే దాగా విపరీతంగా కొట్టారు.శూద్రుడైన ముకుత్ సింగ్ యాదవ్ ప్రవచనాలు చెప్పకూడదని,పూజారిగా ఉండకూడదని అతనికి గుండు కొట్టించడం సిగ్గు చేటని ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ బ్రాహ్మణులపైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజులు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలి

వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీధర్ గారిని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 27:** శుక్రవారం రోజున సచివాలయంలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి శ్రీధర్ గారిని కలిసి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తో కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు.బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు అన్నిటిని విడుదల చేయండి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహా నాయక్**



**హైదరాబాద్ వెలుతురు జూన్ 27:** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు అన్నిటిని విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి యావత్ సమాజం తరఫున విజ్ఞప్తి చేసినట్లు ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్స్ పూర్తయిన విద్యార్థులకు ఒరిజినల్ ధ్రువ పత్రాలు కోసం కాలశాలకు వెళితే పూర్తి ఫీజు చెల్లిస్తే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు 2000 కోట్లు టోకెన్లు ఇచ్చి మరి నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు బలహీన వర్గాల విద్యార్థులు భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని నరసింహ నాయక్ కోరారు ఈ సందర్భంగా లేనిపక్షంలో తెలంగాణలో ఉన్నటువంటి కాలేజీలు స్కూలు బంద్ ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇప్పివ్వండి

- విక్రమ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 27:** బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ గారిని కలిసి విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపిన కాలేజీ యాజమాన్యల పై చర్యలు తీసుకోవాలని కోరినా బీసీ విద్యార్థి సంఘము జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్ . విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో, కళాశాల యాజమాన్యాలు కోర్సులు పూర్తి చేసిన తర్వాత కూడా అసలు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందువల్ల, వారు ఉన్నత చదువులకు వెళ్లాలనుకున్నా లేదా ఉద్యోగాలకు వెళ్లాలనుకున్నా, వారికి అసలు సర్టిఫికెట్లు అవసరం. అందువల్ల, ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై కనికరం లేకుండా వారి సర్టిఫికెట్లను వెనక్కి తీసుకుంటున్నాయి. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేలా చూడడమే ఫీజు రీయింబర్స్‌మెంట్ల లక్ష్యం. ఇక్కడ, విద్యార్థికి కళాశాల ఫీజుతో ఎటువంటి సంబంధం లేదు. ప్రభుత్వం దీనిపై నమ్మకంగా ఉంది, కాబట్టి వారు కౌన్సెలింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల ద్వారా చేరారు, కానీ కళాశాలలు ప్రభుత్వాన్ని అడగకుండానే విద్యార్థుల నుండి దోపిడీని వసూలు చేస్తున్నాయి. ఫీజులు చెల్లించలేని మరియు ఉన్నత చదువులను కొనసాగించలేని వారు, వెంటనే తగిన చర్యలు తీసుకొని వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని ప్రభుత్వం వారికి అండగా నిలిచి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరుతున్నాము కార్యక్రమంలో బీసీ సంఘము కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ సంఘము కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కలిసిన వారిలో ఉన్నారు

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా

**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

*బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, ప్రభుత్వం రాచాలకు భద్రత కల్పించాలి*

*బీసీ విద్యార్థి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తి గౌడ్*

*మరియు పి. బడేసబ్. ఎంబిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డిమాండ్*

*రామ్మూర్తి గౌడ్, బడేసబ్ లు మాట్లాడుతూ బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు*

*బీసీల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల తన సమస్యలుగా భావిస్తూ జిల్లాలనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నటువంటి బీసీల ముద్దుబిడ్డ యుగంధర్ అన్న*

*దుండగులను 24 గంటల్లో అరెస్టు లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని బీసీ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం*

*దమ్ము ధైర్యం ఉంటే ముందు వచ్చి ఎదుర్కోవాలి అంతేగాని పిరికిపందల వచ్చి దాడి చేస్తే భయపెడితే భయపడే వ్యక్తి కాదు రాచాల యుగంధర్ గారు ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడుతాడు*



హైదరాబాద్ వెలుతురు జూన్ 27:

## బిసిల 42శాతం రిజర్వేషన్ల పై రాజకీయ పార్టీల ఎత్తుగడలను గమనిస్తున్న బిసిలు

గౌడ ఐక్య సాధన సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 27:** బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ప్రక్రియలో బాగంగా కాంగ్రేస్ పార్టీ ప్రత్యేక జీవో తీసుకొస్తే ఆపార్టీ బిసిల సంపూర్ణ విశ్వాసం చూరగొంటుందని బిసిల 42శాతం రిజర్వేషన్ల పై రాజకీయ పార్టీల ఎత్తుగడలను బిసిలు గమనిస్తున్నారని గౌడ ఐక్య సాధన సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ అన్నారు రెండు జాతీయ పార్టీల వ్యూహ ప్రతి వ్యూహలలో బిసిలు పావులు కావోద్దని ఆయన అన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఇంత చేసిన కాంగ్రేస్ చివరిదశగా ప్రత్యేక జీవో తీసుకొని రావలని, బిసి కుల సంఘాలతో మరో సారి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడి ని కలిసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాల్సిన బాధ్యత బుజాన వేసుకోవాలని విజ్ఞాప్తి చేసారు. ఈ డబ్ల్యూస్ రిజర్వేషన్ల విషయంలో మూడు రోజుల్లో బిల్లు తెచ్చిన కేంద్ర బిజేపి ప్రధాని నరేంద్ర మోడి బిసిల న్యాయమైన 42 శాతం రిజర్వేషన్ల విషయంలో వెనుకంజ వేయడం తగధని ఈ వర్ష కాల పార్లమెంట్ సమావేశాల్లో42 శాతం రిజర్వేషన్ల బిల్లును 9 షెడ్యూల్ లో పొందు పరిచి రిజర్వేషన్ల అమలు చేసే విధంగా కృషి చేయలని కోరారు. అప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిద వేయలని అంబాల నారాయణ గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు

**లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మహబూబ్‌నగర్,జూన్27( వెలుతురు):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఏ మాత్రం జాప్యం చేయొద్దని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన ఆయన.. లబ్దిదారులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. బిల్లులు రావు అనే భయంతో ఉండకూడదన్నారు. లబ్దిదారులు నిర్భయంగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. తన ఇళ్లు, ఆస్తులు అమ్మి అయినా సరే లబ్దిదారులకు డబ్బులు చెల్లిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రులు జూరాలపై ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. జూరాలకు 2009లో 12 లక్షల క్యూసెక్కుల నీరు వదిలిన ఎవరికి నష్టం జరగలేదు. ఏ గ్రామం కూడా మునగలేదు. 2014-15లో రోప్ లు తెగిన ఎవరు మాట్లాడలేదు. ప్రస్తుతం 8 రోఫ్ లు తెగినవి 4 గేట్లు మరమ్మతులు చేశాం. ముందస్తు వరద కారణంగా ఇంకా మరో 4 మరమ్మతులకు ఆటంకం కలిగింది. జూరాల డ్యాం కట్టింది కాంగ్రెస్ పార్టీ. డ్యాంకు వెళ్ళే రోడ్డు కూడా వేసింది కాంగ్రెస్ పార్టీనే. 2017 లో 51 రోఫ్ లు మార్చినారు అప్పుడే ఏమి ప్రమాదం జరగలేదు. ఈ రోఫ్ లు మరమ్మతులు చేసుకోవడం నిరంతర పక్రియ. కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అన్ని ప్రాజెక్టులు నిర్మించాం. కాంగ్రెస్ పార్టీ హాయంలో నిర్మించిన ప్రాజెక్టులు 400 సంవత్సరాలు అయినా కూడా ఇంకా భద్రతగానే ఉన్నాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కుంగిపోయినా కూడా ఎవరు పట్టించుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లరు కుంగిపోయినా డ్యాంకు ఏమి కాలేదని కేసీఆర్ కేటీఆర్ అంటున్నారు 10 సంవత్సరాల నుంచి సంగబండ డ్యాంకి గేట్లకు గ్రీసు కూడా పెట్టలేదు. సంగంబండ 18 ఎండ్లనుంచి వెనక పడింది. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో అడ్డుగా ఉన్న బండను పగులగొట్టి పునరావాస బాధితులకు నష్టపరిహారం డబ్బులు ఇప్పించాం. నేను గెలిచిన 18 నెలలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని మంత్రి వాకిటి వ్యాఖ్యానించారు.

## బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే అరెస్టు చేయాలి

బీసీ పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 27:** రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ అన్న దాడి ఖండిస్తూ దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదు బీసీల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల తన సమస్యలుగా భావిస్తూ జిల్లాలనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళు న్నటువంటి బీసీల ముద్దుబిడ్డ యుగంధర్ అన్న దుండగులను 24 గంటల్లో అరెస్టు లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని బీసీ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం దమ్ము ధైర్యం ఉంటే ముందు వచ్చి ఎదుర్కోవాలి అంతేగాని పిరికిపందల వచ్చి దాడి చేస్తే భయపెడితే భయపడే వ్యక్తి కాదు మా అన్న ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడుతాడు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా పొలిటికల్ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ రేనట్ల మల్లేష్ గౌడ్ చేవెళ్ల కాన్స్టెన్సీ అధ్యక్షుడు ముత్యాలు వినోద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

**హైదరాబాద్,జూన్27( వెలుతురు):** భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళ్తుండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళ అభివృద్ధి

విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు జూన్ 27:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఎన్రోల్మెంట్, ఒక్కో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, మండలాల వారీగా ఉన్న పాఠశాలలు వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, వివిధ పాఠశాలల మధ్య దూరం, ఎక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గడానికి కారణాలు ఏంటి? అనే ఇత్యాది అంశాల పై నల్గొండ యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మండలాల వారీగా ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల పనితీరు, వసతుల పై సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ఎటువంటి మౌలిక సదుపాయాల ను అభివృద్ధి చేసుకోవాలనే విషయం పై ఈ సమావేశం లో ప్రణాళికలు రూపొందించారు... ప్రణాళిక ప్రకారం ప్రతి మండలంలో ఐదు నుండి ఆరు పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. మునుగోడు మండలంలో 5, చండూరు మండలంలో 5, గట్టుప్పల్ మండలంలో 4, నాంపల్లి మండలంలో 6, చౌటుప్పల్ మండలంలో 12, నారాయణపూర్ మండలం లో 7 స్కూళ్లను కలుపుకొని మొత్తం 43 క్లస్టర్ పాఠశాలలను అత్యాధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసుకుంటే 20,000 మంది విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించవచ్చని వీటి అభివృద్ధికి గాను 285 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రణాళికలు రూపొందించారు... ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా 330 పాఠశాలల్లో 9, 900 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ 43 క్లస్టర్ పాఠశాలల ను అభివృద్ధి చేసుకున్నట్లయితే 20వేల మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నాణ్యమైన విద్యను అందించవచ్చని పేర్కొన్నారు.. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళ ను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డీఈవో బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ, మునుగోడు చండూరు నాంపల్లి గట్టుప్పల్ మర్రిగూడెం నారాయణపురం చౌటుప్పల్ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.....

## ప్రభుత్వం పేద ప్రజలకు సర్వీస్ చేయడానికి ఉన్నది, ప్రభుత్వానికి విద్య వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి

**- హెల్త్ రివ్యూ లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జూన్ 27:** ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై భరోసా కల్పించే విధంగా ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది బాధ్యతతో పని చేయాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పేద ప్రజలకు సర్వీస్ చేయడానికే ఉన్నదని ప్రభుత్వానికి విద్య వైద్యం అనేవి రెండు కళ్ళ లాంటివని.. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజల వైద్యంపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... ఇదే అదనుగా ప్రైవేట్ ఆస్పత్రిలు ప్రజల జేబులు లూటీ చేస్తున్నాయన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందుతుందని బాగా చూస్తారని ప్రజల్లో నమ్మకం కలిగేలా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది పనిచేయాలన్నారు.. ఇటీవల కాలంలో ప్రజలపై వైద్యభారం ఎక్కువగా పడుతుందని దానిని తగ్గించాల్సిన బాధ్యత, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించే బాధ్యత ప్రభుత్వ డాక్టర్లు సిబ్బందిపై ఉందన్నారు... ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు.. ప్రతి పిహెచ్సిలో 75% సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా టార్గెట్ పెట్టుకోవాలని సూచించారు... ఇప్పటినుండి ప్రతినెల వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని వచ్చే నెల నిర్వహించే సమీక్షలో పని విధానం పై మార్పు రావాలన్నారు. భవిష్యత్తులో ప్రతి వ్యక్తి హెల్త్ ట్రాక్ రికార్డు నమోదు చేయాలని ప్రతి గ్రామపంచాయతీలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేలా ప్రయత్నిస్తామన్నారు... చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు సిబ్బంది పేషంట్ల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ట్రీట్మెంట్ చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా వెంటనే యాదాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ చిన్న నాయక్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన ఏ ఒక్క పేషంటును కూడా ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయొద్దన్నారు.. మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతకు సంబంధించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.. ప్రజా వైద్యం విషయంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వైద్యాధికారులు కలిసి టీం వర్క్ గా పని చేయాలని, మీకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాదని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే బాధ్యత మీదన్నారు... ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, నల్గొండ డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, దేవరకొండ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కళ్యాణ చక్రవర్తి, చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్వో యశోద, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ ఎల్ హెచ్ పి ఎస్ లు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..

- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



**నెల్లికుదురు జూన్ 27 వెలుతురు:**
త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నేత మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైనందున ప్రజలు బిఆరెస్ కు పట్టంకట్టనున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్లు కాసం లక్షారెడ్డి,గుండా వెంకన్న,వెంకటేశ్వర రెడ్డి,అనిల్,వెన్నాకుల శీను, వీరగాని మల్లేశం గౌడ్, బిక్కు,బోజ్య నాయక్, ఆదిరెడ్డి, రాంచంద్రు, జగయ్య, ఎడ్ల మహేష్ మాజీ ఎంపీటీసీలు సర్పంచులు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**- కూనూరు సాయికుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 27**
మండలం బోగారం గ్రామానికి చెందిన గట్టు చంద్రమ్మ ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మృతి చెందింది, ఆమె మృతికి చింతిస్తూ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మృతురాలి కుటుంబా సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు వీరి వెంట పాల్గొన్నవారు, గోగు సత్తయ్య (జిఎస్) మాజీ ఎంపీటీసీ రామలింగం, కునూరు రాజు, గుంతకండ నవీన్ రెడ్డి, కునూరు శ్రీనివాస్, చింతల వెంకటేష్, మేడి కృష్ణ, మేడి లింగస్వామి, మేడి అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ అడ్వాన్స్డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల




**హైదరాబాద్,జూన్27( వెలుతురు):**
తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది. బాలికలు, బాలుర కంటే 6.03 ? అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

## దర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనులలో, ఇండ్లను ఇంటి స్థలాలను తొలగించవద్దు.

**- అధికారులతో వాగ్వాదం చేసిన గ్రామస్తులు**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 27**
కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వ పునరనిర్మాణ పనుల్లో భాగంగా పేదలు నిర్మించుకున్న ఇండ్లు, ఇంటి స్థలాలను కూల్చకుండా ప్రత్యామ్నాయం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు. ఇటీవల అధికారులు మార్కింగ్ పెట్టడంతో జిల్లా కలెక్టర్ కు బాధితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో వినతి అందించగా భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జగన్నాధ రావు,డిఇ కృష్ణారెడ్డి, ఏఇ బాలరాం ఇతర ఇరిగేషన్ అధికారులు పరిశీలనకు రాగ గ్రామస్తులు, బాధితులు అధికారులతొ వాగ్వాదం చేశారు. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం భూసేకరణ చేసి కాల్వ నిర్మించి ఇప్పుడు ఎలాంటి నోటీసులు లేకుండా అప్పులు చేసి కొనుక్కొని, తరతరాలుగా ఉంటున్న ఇండ్లను తొలగి స్తామంటే ఊరుకునేది లేదని అన్నారు. వెంటనే అధికారు లు సమగ్రంగా సర్వే నిర్వహించి కాల్వ పనులకు ప్రత్యామ్నాయంగా ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, అంతటి నరసింహ, కల్లూరి జంగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం,ఆకిటి శ్రీను, జాల నరేష్, దగ్గుల నరేష్, బాణాల నవీన్ రెడ్డి, తిరుపాల పాండు, జాల చంద్రయ్య, దావనూరు యాదయ్య, తీర్పాల వెంకన్న,అవనగంటి శేఖరు, మోటే నరేష్,సాపిడి నరసింహ, తండ లింగయ్య,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్,బాత్క బిక్షం,,రేపాక రమేష్,బోయపల్లి శంకర్,, జాల లక్ష్మమ్మ, జాల నిర్మలమ్మ, బోయపల్లి వసంత,బోయపల్లి యాదమ్మ, తిరుపాల లక్ష్మమ్మ, వీరమల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హాస్టల్ పునః ప్రారంభానికి సిద్ధం.

### వసతి గృహంలో చేరుదాం. సదుపాయాలు పొందుదాం.!





**ఇనుగుర్తి, జూన్ 27, వెలుతురు:**
మానుకోట జిల్లా చారిత్రక ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర వసతి గృహం పునః ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సుమారు 50 సంవత్సరాల క్రితం ప్రారంభమైన హాస్టల్ ఎంతోమంది విద్యార్థులకు ఆశ్రయమిచ్చి ఉన్నత చదువులు,ఉన్నత ఉద్యోగాలు పొందడానికి కారణమైంది. గత రెండు సంవత్సరాల నుంచి అడ్మిషన్లు సరిగా లేకపోవడంతో హాస్టల్ కొనసాగలేదు. మంచి బిల్డింగ్ తోపాటు అన్ని వసతులు ఉన్న బాలుర వసతిగృహం మళ్లీ ప్రారంభించడానికి ప్రభుత్వం ఆదేశాలు రావడంతో ప్రారంభించడానికి రెడీ అయింది. పేద విద్యార్థులు చదువు మధ్యలో నిలిపి వేయకూడదనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వసతి గృహాన్ని వినియోగించుకోవలసిన బాధ్యత స్టూడెంట్స్ తో పాటు పేరెంట్స్ పై ఉంది. అందుకే హాస్టల్లో చేరి సదుపాయాలు పొంది ఎందరినో విద్యా వికసితులు కావడానికి ఆశ్రయమిచ్చిన హాస్టల్ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ముఖ్యంగా పేదలపై ఉంది.

### హాస్టల్లో ప్రవేశాలు పొందాలి వార్డెన్ రాంబాబు.

ఇనుగుర్తి ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రవేశాలు పొందాలని వార్డెన్ ఎడెల్లి రాంబాబు సూచించారు. ఇప్పటికే సుమారు 15 మంది అడ్మిషన్లు తీసుకున్నారన్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్ సైతం వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వార్డెన్ విద్యార్థులకు పేరెంట్స్ కు పిలుపునిచ్చారు. 3వ,తరగతి నుంచి10వ, తరగతి బాలురు వసతి గృహంలో అడ్మిషన్లు పొందవచ్చున్నారు. ఇనుగుర్తి తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

## హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై మున్సిపల్ కమిషనర్ తో చర్చించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**హుజురాబాద్ వెలుతురు జూన్ 27:**
హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై శుక్రవారం రోజున బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ తో చర్చించారు. ఇటీవల కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షుడి కృష్ణారెడ్డి , హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో స్టేడియం ఏర్పాటు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి స్టేడియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు , పరిపాలన అనుమతుల విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా స్టేడియం ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు గంగాడి కృష్ణారెడ్డికి తెలియజేశారు. ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం అనువైన ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్ పంపించడం పట్ల ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్,యాళ్ళ సంజీవరెడ్డి, అంకతి వాసు, బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాకాజ్ నోటీసులు జారీ చేశాం.

- డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్న నాయక్

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 27**



ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలో అయిదుగురు డాక్టర్లు గైర్హాజరు కావడంతో, వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డి సి హెచ్ ఎస్ డాక్టర్ చిన్న నాయక్ తెలిపారు. శుక్రవారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, శానిటేషన్ సూపర్వైజర్ కు నోటీసులు జారీ చేశారు. వార్డులను పరిశీలించి రోగులతో, మాట్లాడి రెండు రోజుల్లో ఆర్వో ప్లాంటును అందుబాటులోకి తీసుకువచ్చి, తాగునీరు అందిస్తామని వారికి తెలిపారు. ప్రతి మంగళవారం ఫిజీషియన్ డాక్టర్ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. గైనకాలజిస్ట్ వైద్యురాలు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆస్పత్రి వైద్యులతో నర్సింగ్ , ప్యారామెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి మన్ననలను పొందాలని వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని పలు సూచనలు చేశారు. బయోమెట్రిక్ హాజరుతోనే వేతనాలు అందించడం జరుగుతుందని సమయపాలన పాటించకుంటే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట వైద్యులు బి వీరన్న, నాగేశ్వరరావు, మాధవచారి, దేవేందర్, రాజ గోపాల్, నవీన్ సింగ్, నర్సింగ్ సూపరిండెంట్ విజయలక్ష్మి, హెడ్ నర్సులు రాణి, సువర్ణ, ల్యాబ్ అనాలిస్టు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## అవినీతి అంతం డివైఎఫ్ఐ పంతం.

**- లంచం నిర్మూలన కోసం యువత ఉద్యమించాలి.**

**- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 27**
లంచం, అవినీతి లేని సమాజం కోసం యువత పాటుపడాలని, అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో లంచం అడగకు-లంచం ఇవ్వకు గోడ పత్రికను మండల కమిటీ ఆధ్వర్యంలో,ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుందని గ్రామీణ పేదలను ఆసరాగా చేసుకొని డబ్బులు ఇస్తేనే పనులు చేస్తామని అధికారుల వ్యవహారాన్ని యువత తీవ్రంగా కండించి ఉద్యమించాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల చేత పనులు చేయించుకోవాలని లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల మాజీ అధ్యక్షుడు మునికుంట్ల లెనిన్, నాయకులు వేముల సైదులు, మేడి ముకుంద,పల్లె లింగ స్వామి,అకిటి శ్రీను, జెల్లల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ మండల కార్యదర్శిగా ఉట్కూరి నర్సింహ్మ మూడోసారి ఏకగ్రీవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 27**
మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మండల కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఊట్కూరి నరసింహ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా కళ్లెం రామచందర్ ను ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం జరిగిన సీపీఐ 18వ మండల మహాసభ మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ,నా ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులకు, మండల నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యల పైన పోరాడుతానని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డయాలసిస్ బాధితులకు పెన్షన్ హర్షనీయం..

- బాధిత సీనియర్ జర్నలిస్ట్ చంద్రమౌళి గౌడ్.



**నెల్లికుదురు, జూన్ 27, వెలుతురు:**
రాష్ట్రంలో డయాలసిస్ బాధి తుల పై దయ చూపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.2016 పెన్షన్ ప్రకటించి మంజూరు చేయడం పట్ల సీనియర్ జర్నలిస్టు,డయాలసిస్ బాధితులు పెరుమాండ్ల చంద్రమౌళి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఆయన స్వగృహంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. డయాలసిస్ బాధితుల కష్టాలను ను తెలుసుకున్న సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత పేషెంట్లు ఎన్నో ఇబ్బందులు పడుతూ ప్రాణాలను కాపాడుకోవడం కోసం డయాలసిస్ సెంటర్లకు బాధితుల ఆరోగ్య స్థితిని బట్టి బస్సులు వివిధ వాహనాలలో అటెండెంట్ తో సహా వెళ్తారన్నారు. ప్రతి రెండు మూడు రోజులకు వేలాది రూపాయలు ఖర్చవుతున్న దృష్ట్యా పెన్షన్ ను ముఖ్యమంత్రి రూ.10 వేలకు పెంచాలని చంద్రమౌళి గౌడ్ వినమ్రతా పూర్వకంగా డిమాండ్ చేశారు.


## ఈ నెల 30వ తేదీ లోగా రేషన్ బియ్యం తీసుకోండి

**- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27**
జిల్లాలోని రేషన్కార్డుదారులు ఈ నెల 30వ తేదీ లోగా రేషన్ సన్నబియ్యం తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలోని 2 లక్షల 23 వేల 833 రేషన్కార్డుదారులకు గాను ఇప్పటి వరకు 88.19 శాతంతో 1 లక్షా 94 వేల 414 కార్డుదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ సన్నబియ్యం తీసుకోని రేషన్ కార్డుదారులకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, గడువు పొడిగింపు ఉండదని, రేషన్కార్డులు త్వరగా రేషన్ సన్నబియ్యం తీసుకోవాలని తెలిపారు.

# అడ్వకేట్ కిరణ్ వనపర్తి డీసీసీకి అర్హుడా...!?

- **ఎందుకు కాదు...! చిన్నారెడ్డి....!**
- **ఇస్తే స్వాగత్తిస్తారా... మేఘా రెడ్డి...!?**
- **కార్యకర్తల అభిప్రాయం ఏమిటి..?**
- **జిల్లా మొత్తం సుపరిచితుడా...?**
- **మండలాల్లో పార్టీ నిర్మాణం భలోపేతం చేయగలడా...!?**
- **ప్రభుత్వ ప్రతిష్ట ను ప్రజా క్షేత్రంలో నిలపగలడా...!?**



**వనపర్తి వెలుతురు 27జూన్:**
కిరణ్ కుమార్ అనేకంటే అడ్వకేట్ కిరణ్ కుమార్ గా అందరికి సుపరిచితుడు. అంతకంటే వనపర్తి రాజుల కుటుంబంకు వనపర్తి జిల్లా కుటుంబ ప్రజలకు అత్యంత నమ్మిన బంటుగా కాంగ్రెస్ వాదిగా చిన్నారెడ్డి నాయకత్వంలో మూడు దశబ్దాల కాలం గెలుపు ఓటములకు సంబంధం లేకుండా పార్టీ జెండా మోసిన విధేయుడిగా కిరణ్ పేరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో తెలియని వారుండరు. ఇదిలా ఉంటే వారి చరిత్ర సైతం కాంగ్రెస్ దే.. ఎందుకంటే తానొక్కడే కాదు తన తండ్రి రామకృష్ణ రావ్ కూడా కాంగ్రెస్ వాది. వారిది కూడా నమ్మిన వారికి ఎప్పటికి రుణపడి వుండే కట్టప్పల కుటుంబం అనవచ్చు ఎందుకంటే వనపర్తి రాజుల నుండి నేటి కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా డీసీసీ రేసు వరకు పార్టీ నిఖరసైనా కార్యకర్తగా అడ్వకేట్ కిరణ్ ప్రస్తావన మా పత్రికలో రాయడం కంటే కూడా ప్రజలకే బాగా తెలుసు. ఇక ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశం వస్తే దూసుకుపోయే వారు ఉన్నప్పటికీ.. అవకాశం ఇస్తే దూసుకుపోతా అంటూ కిరణ్ పార్టీ అధిష్టానం దగ్గర అడగటం, సీనియర్ నాయకులను, మంత్రులను, ఎంపీలను కార్యకర్తలను అడుగుతున్న విధానం ఎప్పటికి చిరస్తాయి. ఎందుకంటే నాయకుడు తన కు కావల్సింది అడగటంలో ఇస్తే ఆ పదవికి వన్నె తేవటం లో అందవేసిన చేయిగా మారటం అన్ని ఒకేత్తు అయితే ఇన్ని దశాబ్దాల నిరీక్షణ తరువాత ఒక చిన్న జిల్లా డీసీసీ పదవిని అడగటం తన పార్టీ అనుభవం ముందు ఇది చాలా చిన్న తురాయి మాత్రమే అనవచ్చు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రికి మరియు పార్టీ అధిష్టాన నాయకుడు రాహుల్ గాంధీకి సైతం తెలిసిన పేరు అడ్వకేట్ కిరణ్ ది. మరి ఈ తరుణంలో కిరణ్ కు పదవి ఇవ్వటం పార్టీ కి ఒక మంచి మైలేజ్ అనేది సైతం వనపర్తి ప్రజల మరియు కాంగ్రెస్ అసలైన కార్యకర్తల అభిమతం అనటానికి అవకాశాలు ఎక్కువే అని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మరి ఇన్ని లక్షణాలున్న కిరణ్ కు ఈ పార్టీ పదవి దక్కుతుంద లేదా అనేది వేచి చూడవలసిన అంశం అని జర్నలిస్ట్ గా నా అభిప్రాయం రవికుమార్ బుద్దారం ఉమ్మడి జిల్లా ఇంచార్జి 9666480481.

హైదరాబాద్ వెలుతురు

# అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు ఒక్కటే

- ఇల్లిల్లు తిరుగుతూ ఇంటి సమస్యలు తెలుసుకుంటూ.. పల్లెల్లో పర్యటిస్తు ప్రజలతో మమేకమైతు.. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి గల్లీ గల్లీ తిరుగుతున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- ఊరు అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసికట్టుగా ఉండాలి ఒకరినొకరు సహకరించుకోవాలి
- గ్రామం అనేది శాశ్వతంగా ఉండేది ఎన్నో తరాలు నివసించాయి, ఇంకెన్నో తరాలు నివసించాలి
- గ్రామాలలో పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలు శాస్త్రీయంగా పకడ్బందీగా అభివృద్ధి చేసుకోవాలి
- గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలంటే గ్రామంలో గ్రామ పరిసరాలలో వీలైనన్ని మొక్కల్ని నాటాలి




**మర్రిగూడెం వెలుతురు జూన్ 27:** గ్రామాలలో చేసే అభివృద్ధి శాశ్వతంగా ఉండాలంటే గ్రామస్తులందరూ ఏకతాటి పైకి వచ్చి ఒకరినొకరు సహకరించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుక్రవారం రోజున ఉదయాన్నే మర్రిగూడెం మండలం ఎర్రగండ్ల పల్లి గ్రామానికి చేరుకొని గ్రామం మొత్తం కలియతిరిగారు. కరెంటు లూస్ లైన్స్ గృహాలకు దగ్గరగా ఉండడంతో వాటిని వెంటనే మార్చాలని ఏఈ కి చెప్పారు.. గ్రామాలలో పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని రోడ్లు డ్రైనేజీ కరెంట్ పోల్స్, కరెంటు లైన్స్ , త్రాగునీటి పైపు లైన్ లను శాస్త్రీయంగా పకడ్బందీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు... గ్రామీణ వాతావరణం ఉట్టి పడాలంటే గ్రామంలో గ్రామ పరిసరాలలో వీలైనన్ని మొక్కల్ని నాటాలన్నారు... గల్లి గల్లి తిరుగుతూ ఎటువంటి సమస్యలు ఉన్నాయో ప్రజలని అడిగి తెలుసుకున్నారు... మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు కానీ నిరుపేదల ఇళ్లలోకి వెళ్లి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.. విలేజ్ మ్యాప్(గ్రామ నక్ష) ను ముందు పెట్టుకొని చుక్క మురుగునీరు నిలవకుండా డ్రైనేజీ సిస్టం ని అభివృద్ధి చేయాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు... ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది అని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు వచ్చి ఒకరినొకరు సహకరించుకుని గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.. గ్రామ అభివృద్ధికి పార్టీలకు సంబంధం లేదని అభివృద్ధి విషయం లో అన్ని పార్టీలు కలిసి రావాల్సిందేనని అన్నారు... గ్రామం శాశ్వతమైనదని ఎన్నో తరాలు ఇక్కడ జీవించాయని ఇంకెన్నో తరాలు జీవించాల్సిన గ్రామాన్ని కలిసికట్టుగా అభివృద్ధి పరుచుకోవాలన్నారు. గౌరవ శాసనసభ్యులతో పాటు మర్రిగూడ మండల ముఖ్య నాయకులు, ఎర్రగండ్లపల్లి గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు...

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం


- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, జూన్27(వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాలు కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుందామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పొరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు.చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌ల్లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నాపై ఎన్ని దాడులు చేసినా పోరాటాన్ని ఆపేది లేదు

- కారుపై రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య
- తక్షణమే స్పందించిన పోలీస్ శాఖకు నా సలామ్
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్






**వనపర్తి వెలుతురు జూన్ 27:** తాను అనేక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నానని...దానిని ప్రోత్సహించేవారు అనేకం ఉన్నా.. నచ్చని వారే దాడులను తెగబడతారని, ఇలాంటి దాడులకు భయపడబోనని... సమస్యలపై పోరాటాన్ని ఆపేది లేదని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి 12 గంటల సమయంలో తన స్వగ్రామమైన వడ్డెవాటకు వెళ్తుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తన కారుపై రాళ్లతో దాడి చేశారని, కారు డ్రైవర్ చాకచక్యంతో కారు ముందుకు వేగంగా పోనివ్వడంతో తృటిలో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఈ విషయమై శుక్రవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాడి జరిగిన విషయాన్ని సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వగానే 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకొని తమకు రక్షణ కల్పించి, కంప్లైంట్ ఫైల్ చేయడంతో పాటు ఉదయాన్నే ఘటనా స్థలం వద్ద దర్యాప్తు చేపట్టి, క్లూస్ టీంను పిలిపించి విచారణను వేగవంతం చేశారన్నారు. ఘటన జరిగిందని తెలిసిన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకొని తనకు రక్షణగా ఉన్నందున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా దాడి చేసిన వారు ఎవరైనా సరే వారిని వదిలిపెట్టొద్దని చట్టరీత్యా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరారు. జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యలపై 15 ఏళ్లగా తాను పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఉచిత విద్యా, వైద్యంపై, రైతుల సమస్యలపై, ప్రభుత్వ ఆఫీసుల్లో లంచావతారులపై, పర్యావరణానికి హాని కలిగిస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమపై, అక్రమ మైనింగ్ తవ్వకాలపై మరియు జిల్లాలో నెలకొన్న అనేక సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నానని చెప్పారు. ఈ దాడి జరిగినంత మాత్రన తన పోరాటాన్ని ఆపేస్తానని అనుకుంటే అది వారి అవివేకమని మండిపడ్డారు. ఎన్ని దాడులు చేసినా అదిరేది లేదు, బెదిరేది లేదు.. ప్రజల కోసం ప్రాణ త్యాగానికైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని పోరాటం చేస్తలేమని, నిజాయితీగా కొట్లాడుతున్నామన్నారు. ఇకనైనా దాడులు చేసే దుండగులు ఎవరరైతే ఉన్నారో వారు ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, నరసింహ యాదవ్, స్వప్న, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, అరవింద చారి, బత్తుల జితేందర్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, నాగరాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, బీసీ కుల సంఘాల జెఏసి నాయకులు రాములు యాదవ్, సత్యం యాదవ్, వెంకటన్న గౌడ్, నజీర్, తిరుపతన్న గౌడ్, కొత్త గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27** ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలను మండల తహశిల్దార్ సంధ్యారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి లతో కలిసి సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం వివరాలు తెలుసుకున్నారు. తహశిల్దార్, మండల పరిషత్ అభిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, వివిధ రకాల ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిశీలించి జారీ చేయాలని తెలిపారు. మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించాలని, పారిశుద్ధ్య పనులు పకడ్బంధీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ కలిసి నీల్వాయి గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష అంచనా నిధులతో అదనపు వసతి గృహ గదులు, మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేసి నూతనంగా ఇంటర్మీడియట్ తరగతుల నిర్వహణను ప్రారంభించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత చదువులకు వెళ్ళే విద్యార్థులకు 18 సం.ఎల వయస్సు నిండుతుందని, తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, దేశ భవిష్యత్తును మార్చే అవకాశం రాజ్యాంగం ఓటు హక్కు ద్వారా మనకు కల్పించిందని, ఓటు సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. బాలికా విద్య ద్వారా అభివృద్ధి జరుగుతుందని, యువతులు ఉన్నత చదువులు అభ్యసించి వ్యాపారం, ఉద్యోగ రంగాలలో రాణించడంతో కుటుంబం, సమాజాభివృద్ధి జరుగుతుందని, తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం బాలికల విద్యకు మద్దతు నిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, మండల స్థాయి మహిళా అధికారులు వసతిగృహాలు, పాఠశాలలను సందర్శిస్తారని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమకు తెలియజేయవచ్చని తెలిపారు. 2047 రైజింగ్ తెలంగాణలో ఇప్పుడున్న విద్యార్థులు ప్రయోజకులై ఉద్యోగంలో, వ్యాపారంలో ఎదిగి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలుస్తారని, జిల్లాతో పాటు రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని ఆకాంక్షించారు. సదుపాయాలు, కుటుంబం, సమాజ సంబంధిత ఏ సమస్యలు ఉన్నా తెలియజేయవచ్చని పరిష్కరించేందుకు కృషి చేస్తామ తెలిపారు. 1 సంవత్సరం నుండి దాదాపు 150 కోట్ల రూపాయల నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ క్రింద అభివృద్ధి చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో 2 కోట్ల 48 లక్షల రూపాయల రాష్ట్ర విద్యుత్ అభివృద్ధి నిధులతో నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాన్ని బెల్లంపల్లి శాసనసభ్యులతో కలిసి ప్రారంభించారు. ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్. ఈ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 27** జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. యశ్వంత్ సాయి, నాబార్డ్ డి.డి.ఎం. వీరభద్రులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రాధాకృష్ణన్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో మార్చి-2025 వరకు పంట రుణం క్రింద 1 వేయి 543 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 2 వేల 482 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 581 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 378 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 26 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 3 వేల 183 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 25 వేల 57 మందికి 270 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 6 వేల 305 స్వయం సహాయక సంఘాలకు గాను 700 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 445 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 49 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ ధన్ పథకం క్రింద 3 లక్షల 7 వేల 600 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 445 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 95 వేల 995 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 36 వేల 45 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 181 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. కెసాన్ క్రెడిట్ కార్డు క్రింద చేపల పెంపకం కొరకు 22 మంది లబ్దిదారులకు 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పశు సంవర్ధక శాఖ ద్వారా మేకల, గొర్రెల, గేదెల పోషణ నిమిత్తం 3 వేల 337 మంది లబ్దిదారులకు 35 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పంట రుణాలకు 2 వేల 422 కోట్ల రూపాయలు, దీర్ఘకాలిక రుణాలకు 765 కోట్ల రూపాయలు, వ్యవసాయ అనుబంధ రుణాలు 157 కోట్ల రూపాయలు, ఇన్ఫ్రాక్చర్ కొరకు 249 కోట్ల రూపాయలు, మొత్తం వ్యవసాయ రంగానికి 4 వేల 203 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రంగాలకు 1 వేయి 105 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 138 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాలు 269 కోట్ల రూపాయలు, మొత్తం ప్రాధాన్యత రంగాలకు గాను 5 వేల 817 కోట్ల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు 1 వేయి 940 కోట్ల రూపాయల రుణ లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ఆధారంగా అభివృద్ధి చెందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాధాన్యత రంగాలలో రుణాల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డూ కల్తీపై సిట్ నివేదిక

## సుప్రీంకు అందించనట్లు సమాచారం

**అమరావతి,జూన్27( వెలుతురు):** తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక అందించింది. రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు ఈ నివేదికను సిట్ అధికారులు అందించినట్లు తెలుస్తోంది.

ఇందులో ప్రధానంగా కేసు దర్యాప్తు పురోగతి, ఇప్పటివరకు దర్యాప్తులో తేలిన విషయాలతో నివేదిక అందించారని సమాచారం. అయితే, ఈ కేసు దర్యాప్తు ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు దర్యాప్తులో బయటపడిన అంశాలు, స్థానిక కోర్టు నుండి హైకోర్టు వరకు కూడా నిందితులు దాఖలు చేసిన పిటిషన్లు, వాటిపైన జరుగుతున్న విచారణ, వాటి పురోగతి తదితర అంశాలను నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

కాగా, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో నిజానిజాలను తేల్చేందుకు సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటైంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది.

ఒక్క టీటీడీకే కాకుండా.. ఇతర దేవాలయాలకు కూడా నకిలీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో తేలింది. టీటీడీ నుంచే నిందితులు దాదాపు 240 కోట్ల వరకు లబ్ది పొందారని వార్తలు వినిపించాయి. నకిలీ నెయ్యి తయారీ, సరఫరాలో భోలేబాబా డైరీదే కీలక పాత్ర అని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

# విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

**- మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి**



**విశాఖపట్నం, జూన్27 ( వెలుతురు):**

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఒకే కుటుంబంలో ఆరుగురి హత్య కేసు

**- హంతకుడు అప్పలరాజుకు మరణశిక్ష విధింపు**

**విశాఖపట్టణం, జూన్27 ( వెలుతురు):**

విశాఖపట్నంలో సంచలనం రేకెత్తించిన ఆరు హత్యల కేసులో ఎట్టకేలకు సెన్సషనల్ తీర్పు వెలువరించింది. 2021 ఏప్రిల్ 15వ తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జుత్తాడ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురుని అప్పలరాజు అనే వ్యక్తి అతి దారుణంగా నరికి చంపాడు.. పాత పగలు, కుటుంబ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ ఘటన అప్పట్లో సంచలనంగా మారింది.. అయితే, నాలుగేళ్ల తర్వాత నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది విశాఖ సెషన్స్ కోర్టు.. నిందితుడు అప్పలరాజుకు మరణశిక్ష విధించడంతో మృతుల కుటుంబ సభ్యులు ఎట్టకేలకు న్యాయం దక్కిందని తెలిపారు.. ఒకే కుటుంబంలో ఆరుగురిని 2021లో హత్య చేశాడు బత్తిన అప్పలరాజు.. అప్పట్లో ఈ హత్యాకాండ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. నిందితుడు బత్తిన అప్పలరాజు.. బమ్మిడి రమణ కుటుంబానికి చెందిన ఆరుగురిని అత్యంత కిరాతకంగా నరికి చంపాడు. మరోవైపు, 2018లో తన కుమార్తెపై విజయ్.. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని, మత్తు మందు కలిపిన పానీయాలు ఇచ్చి ఆమెను మోసం చేశాడని.. అఘాయిత్యానికి పాల్పడ్డాడని.. అంతటితో ఆగకుండా వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేశాడంటూ అప్పలరాజు కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో, కేసు నమోదు చేసిన పోలీసులు విజయ్‌ను అరెస్టు చేశారు. కేసు విచారణ సాగుతోన్న సమయంలో.. తన కుమార్తె జీవితం నాశనం కావడానికి, ఊళ్లో తన పరువు పోవడానికి బమ్మిడి రమణ కుటుంబమే కారణమని రగిలిపోయిన అప్పల రాజు.. ఎలాగైనా ఆ కుటుంబంపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు.. ఈ క్రమంలో ఏప్రిల్ 15న విజయ్ అత్త అల్లు రమాదేవి, విజయ్ భార్య బొమ్మిడి ఉషారాణి, ఆమె ఇద్దరు పిల్లలు ఉదయనందన్, రిషితను కిరాతకంగా హత్య చేశాడు. విజయ్ మేనత్త నెక్కళ్ల అరుణ, విజయ్ తండ్రి బమ్మిడి రమణ ఇలా వరుబెట్టి అందరినీ అత్యంత కిరాతకంగా హత్య చేశాడు..

# జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

**- ఇంధనం నిలిపవేసేందుకు సర్కార్ సన్నాహాలు**



**న్యూఢిల్లీ, జూన్27 ( వెలుతురు):**

జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

# అఖండ గోదావరి ప్రాజెక్ట్ అంటే ఏంటీ

**రాజమండ్రి, జూన్27 ( వెలుతురు):**

2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రిని డెవలప్ చేసేందుకు దాదాపు 95 కోట్లతో టూరిజం శాఖ అభివృద్ధి పనులు చేపట్టింది. దీనికి కేంద్ర సహాయం కూడా లభిస్తోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రాజమండ్రిలో దీనికి శంకుస్థాపన చేశారు. ఇంతకూ అఖండ గోదారి ప్రాజెక్టు అంటే ఏమిటి? రాజమండ్రిలో ఏ ఏ ప్రాంతాల అభివృద్ధి చేస్తారు..రాజమండ్రిలోని గోదావరి తీరానికి పుష్కర్ ఘాట్ అనేది ఒక ఐకాన్ గా మారిపోయింది. ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమమైనా పుష్కర్ ఘాట్ లోనే జరగుతోంది. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రాజమండ్రి పుష్కర్ ఘాట్ శాశ్వత ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చనున్నారు. చారిత్రక నగరంగా పేరొందిన రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర గలిగి వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రతిష్టాత్మక హేవలాక్ వంతెన పునర్నిర్మించనున్నారు. దీన్ని ఒక మల్టీ ఫంక్షనల్ టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ క్రమంలో చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు వేదికగా దీన్ని మార్చేస్తారు. 2.7 కి.మీ ల పొడవైన వంతెనపై ఒక్కొక్కటి 48 మీటర్ల విస్తీర్ణంలో 57 స్పాన్‌లు ఉన్నాయి.. వీటిలో 18 స్పాన్‌లను అభివృద్ధి చేస్తారు.

హేవలాక్ వంతెన ప్రాంతంలో జలపాతాలు, గ్లాస్ వంతెనలు, గేమింగ్ జోన్, స్పేస్ థీమ్, అర్బన్ హాట్ క్రాఫ్ట్ బజార్, హ్యాంగింగ్ గార్డెన్స్, హాలోగ్రామ్ జూ, టైమ్ ట్రావెల్, రైల్ మ్యూజియం, ఆక్వేరియం టన్నెల్ లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నారు.

100 మీటర్ల విస్తీర్ణంలో ఆకర్షణీయమైన జలపాతాలు, వాటర్ స్ప్రేలు, నీటి మీద తేలుతూ ప్రయాణించేలా వినూత్నమైన క్యాస్కేడింగ్ ఫౌంటెన్ డిజైన్లు, లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు చేయడం ద్వారా పర్యాటకులకు మధురమైన అనుభూతిని కల్పించనున్నారు.

**విదేశాల తరహా గాజు వంతెన:**

100 మీటర్ల గాజు వంతెన ఏర్పాటు చేసి పర్యాటకులకు పగిలిన గాజుపై నడిచే అనుభూతిని అందించనున్నట్టు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకుల భద్రతతో పాటు వారు మంచి అనుభూతికి లోనయ్యేలా గాజు వంతెనను తీర్చిదిద్దనున్నారు

ట్రెజర్ హంట్స్, వీడియో గేమ్ లు, ఇంటరాక్టివ్ ఫన్ వంటి కార్యక్రమాలతో అన్ని వయస్సుల వారు ఆనందంగా గడిపేలా 100-మీటర్లలో గేమింగ్ జోన్ ఏర్పాటు చేయనున్నారు. కుటుంబం, స్నేహితులతో సరదాగా గడిపులా, కొత్త నైపుణ్యాలు నేర్చుకునేలా దీన్ని తీర్చిదిద్దనున్నట్టు దుర్గేష్ అన్నారు.

భారతదేశ అంతరిక్ష విజయాల నుంచి ప్రేరణ పొందిన అంతరిక్ష పరిశోధన నేపథ్య ప్రాంతంగా ప్లానిటోరియం స్పేస్ థీమ్ ఉండనుంది. తద్వారా సందర్శకులు సున్నా గురుత్వాకర్షణను అనుభూతి పొందడం, నక్షత్రరాశులను అన్వేషించడం, విశ్వం గురించి తెలుసుకోవడం వంటి అంశాలు నేర్చుకునేందుకు వీలు కలుగుతుంది. అంతేగాక అంతరిక్ష ఔత్సాహికులకు ఇది విద్యాపరమైన జ్ఞానాన్ని అందించేందుకు అవకాశం ఉంది .

**అర్బన్ హ్యాట్ క్రాఫ్ట్ బజార్ :**

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేలా రంగు రంగులతో కూడిన సుమారు 100 స్టాల్స్ తో క్రాఫ్ట్ బజార్ ఏర్పాటు చేయనున్నాం. తద్వారా పర్యాటకులకు స్థానిక కళలు, హస్తకళలు, సాంప్రదాయ వంటకాలు, సంగీతంతోపాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపేలా మరుపురాని వినోదం అందించనున్నారు

**హ్యాంగింగ్ గార్డెన్స్:**

వివిధ రకాల వృక్ష జాతులను ప్రదర్శించే కడియం నర్సరీల నుంచి ప్రేరణ పొంది హ్యాంగింగ్ గార్డెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్టు పర్యాటక మంత్రి దుర్గేష్ అన్నారు. తద్వారా సందర్శకులు బొటానికల్ నైపుణ్యాలను అన్వేషించడంతోపాటు ఉద్యానవనాల పెంపకం గురించి తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుంది. అంతేగాక ప్రకృతితో పర్యాటకులు మమేకం అవుతారు. హెూలోగ్రామ్ సాంకేతికతను ఉపయోగించి వన్యప్రాణులను ప్రదర్శించే విధంగా హాలోగ్రామ్ జూను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల వందల జంతుజాతులను వర్చువల్ విధానంలో చూసేలా, సంభాషించేలా అనుభూతిని అందిస్తుంది. జీవుల పరిణామ క్రమం, జంతువులు సజీవంగా ఉన్నట్లు ప్రతిబింబించేలా జూ ఏర్పాటు కానుంది.

**టైమ్ ట్రావెల్:**

సమయ ప్రయాణాన్ని అన్వేషించేలా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (AI-ఆధారిత థీమ్ ను సందర్శకులకు అందుబాటులోకి రానుంది. తద్వారా పర్యాటకులు భవిష్యత్ కాలాన్ని సందర్శించేలా, విభిన్న కాలాల్లో ప్రయాణం చేస్తున్నట్లు అనుభూతి కలిగించేలా ఏర్పాట్లు చేయనున్నారు.



**రైల్ మ్యూజియం:**

సందర్శకులకు భారతీయ రైల్వే చరిత్రను తెలిపేలా రైల్ మ్యూజియం అందుబాటులోకి తీసుకురానున్నారు. తద్వారా రైల్వే ప్రాముఖ్యత, రైల్ ప్రయాణం, సాంకేతిక పురోగతితో రైల్వేలో వచ్చిన పురోగతి, సాంస్కృతిక చరిత్రను తెలుసుకోవచ్చును.

**అక్వేరియం టన్నెల్:**

అక్వేరియం టన్నెల్ ఏర్పాటు ద్వారా సందర్శకులు పారదర్శకంగా ఉండే టన్నెల్ గుండా ప్రయాణించి లైటింగ్, సౌండ్ తో కూడిన నిర్మలమైన వాతావరణంలో సముద్ర జీవనాన్ని అనుభూతి చెందేందుకు చర్యలు తీసుకోనున్నారు

థీమాటిక్ జోన్‌లకు ఆనుకుని సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను అందించేలా 10 బఫర్ స్పేస్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అందులో ప్రధానంగా ప్రతి బఫర్ జోన్ లో 10 స్టాల్స్ తో ఉండేలా 5 ప్రత్యేకమైన ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్థానికంగా ప్రఖ్యాతి పొందిన వంటకాలతో పాటు అంతర్జాతీయ వంటకాలు అందుబాటులో ఉంచుతారు. పర్యాటకులు విశ్రాంతి తీసుకునేలా సీటింగ్ ప్రాంతాలు, రెస్ట్ రూమ్ లతోపాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేయనున్నారు

కుటుంబంతో, స్నేహితులతో సరదాగా గడిపేలా టాయ్ ట్రైన్ సర్వీస్ ను అందుబాటులోకి తీసుకురానున్నారు

సందర్శకులకు చిరకాలం గుర్తుండేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నారు. తద్వారా ఫోటోలు దిగేందుకు ఆసక్తి ఉండే వారికి జ్ఞాపకాలను పదిలం చేసుకునేందుకు ఉపయోగపడనున్నాయి.

**అధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ అభివృద్ధి:**

హేవలాక్ వంతెన, పుష్కర్ ఘాట్ అనుసంధానం

పుష్కర్ ఘాట్ ను గోదావరి హారతికి, పవిత్ర స్నానాలకు ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు కేవలం స్నానాలు చేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అక్కడ ఎలాంటి అధ్యాత్మిక వాతావరణం లేదు. అఖండ గోదావరి ప్రాజెక్టు అమలు చేసిన అనంతరం ప్రపంచ స్థాయి వసతులు కల్పించి అధ్యాత్మిక వాతావరణం కల్పిస్తాం అంటుంది కూటమి ప్రభుత్వం. ఏడాది పొడవునా యాత్రికులు పుష్కర్ ఘాట్ లో స్నానమాచరించేలా ఏర్పాట్లు చేస్తారు. గోదావరి నది వెంట ఘాట్ లకు వెళ్లేలా బ్రిడ్జి లంక వద్ద బోటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తారు.

**టూరిజం స్పాట్ గా కడియం నర్సరీ:**

భారతదేశపు అతి పెద్ద నర్సరీలో ఒకటైన కడియం నర్సరీకి గోదావరి కాలువ వంటి చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తేవాలని భావిస్తున్నారు

అరుదైన మొక్కలు దొరికే ప్రదేశంగా, పూల తోటలకు ప్రసిద్ధిగాంచిన కడియం నర్సరీకి అందమైన ముఖ ద్వారం, అంతర్గత రోడ్లు, అదనపు హంగులు జోడించి భారీ సంఖ్యలో పర్యాటకులు తరలివచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రాంతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కడియంలో బోటింగ్‌తోపాటు బండ్ అభివృద్ధి చేయనున్నారు. కడియపులంక, పొట్టిలంక, చుట్టుపక్కల నర్సరీల చుట్టూ పర్యావరణ అనుకూల పర్యాటక సౌకర్యాలను అభివృద్ధి చేయనున్నారు రాష్ట్ర పర్యాటక శాఖ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో పెరుగుతున్న పర్యాటకుల డిమాండ్ లను తీర్చి ఆర్థికంగా వృద్ధిని చేకూర్చే లక్ష్యంతో రాజమహేంద్రవరాన్ని ప్రాంతీయ పర్యాటక కేంద్రంగా, ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ గా ప్రమోట్ చేయాలనేది కూటమి ఆలోచన.

గోదావరి కాలువ అభివృద్ధి

భారతదేశంలో రెండో పొడవైన నదిగా పేరుగాంచడంతోపాటు రాజమహేంద్రవరానికి జీవనాడి అయిన గోదావరి కాలువను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నారుగోదావరి చుట్టు ప్రక్కల పర్యాటకులు ఆహ్లాదంగా సేదతీరేలా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఆస్వాదించేలా, కాలువలో పడవపై షికారు చేసే విధంగా తీర్చిదిద్దనున్నట్టు కందుల దుర్గేష్ తెలిపారు.

**సమిశ్రగూడెం గోదావరి కాలువ:**

నిడదవోలు మండలంలో సుందరమైన అందాలకు ప్రసిద్ధి చెంది అనేక ప్రాంతాలను కలిపేలా 23 కి.మీల పొడవైన సమిశ్రగూడెం గోదావరి కాలువను అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పునరాభివృద్ధి చేయనున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా 3.12 మైళ్ల మేర సుందరంగా తీర్చిదిద్దనున్నారు టూరిజం సర్క్యూట్ లో భాగంగా గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే ఈ ప్రాంతంలో స్థానికంగా వినోదాన్ని అందించే సౌకర్యాలు, ఫుడ్ కోర్టు, సేద తీరేలా విశ్రాంతి గదులు ఏర్పాటు చేసి పర్యాటక కళ తీసుకురానున్నారు తద్వారా పర్యాటకులు గ్రామీణ సంస్కృతిని, సాంప్రదాయ పండుగలు, ప్రకృతి సౌందర్యాన్ని అన్వేషించవచ్చు. ఈ ప్రోత్సాహంతో స్థానికంగా ఆర్థిక వృద్ధి జరుగుతుందని ఆశిస్తున్నట్టు మంత్రి అన్నారు.

**పర్యాటక కేంద్రంగా నిడదవోలు:**

విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగి, అద్భుతమైన ప్రాకారాలు, ఆకట్టుకునే ముఖ ద్వారం, ఎత్తైన రాజగోపురంతో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెంలో అలరారుతున్న ప్రముఖ మహిమాన్విత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ కోట సత్తమ్మ దేవాలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా అదనపు యాత్రికుల వసతి గృహాలు ఏర్పాటు చేయనున్నారు. ఆలయ రాజగోపురం ఆధునికీకరించనున్నారు. ఏటా రూ.2 కోట్ల ఆదాయం, పుష్కలంగా భూమి లభ్యత ఉన్న కోటసత్తెమ్మ ఆలయాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా కాలువ కట్టతోపాటు బోటింగ్ ఏర్పాటు చేసి మరింత అందంగా తీర్చిదిద్దనున్నారు లక్షలా మంది భక్తుల పాలిట కొంగు బంగారంగా నిలిచి శంఖు చక్ర గధ అభయ హస్త యజ్ఞోపవీతధారిణిగా ఏకశిలా స్వయం భూవిగ్రహంతో అలరారుతున్న త్రిశక్తి స్వరూపిణి కోట సత్తెమ్మ తల్లి ఆలయంలో ఆధ్యాత్మికతను మెరుగుపరిచేందుకు ఆలయ ఆవరణాన్ని అభివృద్ధి చేసి ఆలయంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నామనీ.. సాంస్కృతిక ప్రదేశంగా తీర్చిదిద్ది దూరప్రాంత యాత్రికులను సైతం ఆకర్షించి పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామనీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.


**ఉపాధి అవకాశాల పెంపు**

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా హేవలాక్ వంతెన, బ్రిడ్జ్ లంక ద్వీపం, పుష్కర్ ఘాట్ మరియు రివర్ ఫ్రంట్ ద్వారా నిర్వహణ, ఆతిథ్యం, విద్య మరియు సాంస్కృతిక రంగాలలో దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 3200 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయనీ. జీవనోపాధి కలగనుందనీ కందుల దుర్గేష్ అన్నారు. ప్రధానంగా టూరిస్ట్ గైడ్ లు, పూజారులు, స్పా థెరపిస్ట్, ఈవెంట్ కోఆర్డినేటర్లు తదితర ఉద్యోగాల కల్పన జరిగి స్థానికంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని భావిస్తున్నట్టు తెలిపారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ పై రాజకీయ యుద్ధం

**మహబూబ్ నగర్, జూన్27 ( వెలుతురు):**

తెలంగాణలో బనకచర్లపై పొలిటికల్ ఫైట్ ఇప్పుడప్పుడే ముగిసేలా కనిపించడం లేదు. ఈ అంశంపై ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ రగడ పీక్స్‌కు చేరుకుంది. రేవంత్ సర్కార్ వైఫల్యం వల్లే ఈ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగుతోందని బీఆర్ఎస్ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. తాము ఈ అంశాన్ని లేవనెత్తే వరకు అసలు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదని కారు పార్టీ కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తోంది. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడాన్ని బీఆర్ఎస్ మరింతగా తప్పుబడుతోంది. చర్చల అంశాన్ని చూపించి కాంగ్రెస్‌ని ఇరుకునపెట్టేందుకు వ్యూహరచన చేస్తోంది. ఏపీతో చర్చలు జరపడం సరికాదని.. ముందు అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేస్తోంది. అయితే ఈ అంశంలో బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టేందుకు కాంగ్రెస్ కూడా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు మీద అసెంబ్లీలో చర్చకు సిద్ధమా కేసీఆర్..? అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గోదావరిలోకి 3 వేల టీఎంసీలు వెళ్తున్నాయని చెప్పింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. మరోవైపు గోదావరి-



బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్నారు మంత్రి ఉత్తమ్. దీనిపై కేంద్ర జలశక్తి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ నెల 30న బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామన్న ఉత్తమ్.. గతంలో బీఆర్ఎస్ ఈ ప్రాజెక్ట్‌కు ఎలా సహకరించిందో వివరిస్తామన్నారు. గతంలో ప్రగతిభవన్ వేదికగా ప్రాజెక్టు డిజైన్ అయిందన్నారు. ఇటు బీఆర్ఎస్, అటు కాంగ్రెస్ రెండూ బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో రాజకీయంగా ఎత్తుకుపైఎత్తు వేస్తుండటంతో.. రాబోయే రోజుల్లో ఇది అంశంపై మరింత రగడ ఖాయమనే చర్చ జరుగుతోంది. జల వివాదాలపై ఏపీతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అంటటున్నారు. గొడవలు పెట్టుకోవడం కాదు.. చర్చలే తమకు మొదటి ప్రాధాన్యత అంటున్నారు. అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తానే ఆహ్వానిస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్క రోజు కాదు.. అవసరమైతే 4 రోజులైనా కూర్చొని చర్చించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. చర్చలపై విమర్శలు వచ్చినా పట్టించుకోనంటున్నారు. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదు. అలాగని ఎవరి కోసమో తమ హక్కులను వదులుకునేది లేదని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. బనకచర్లపై కేంద్రాన్ని సంప్రదించక ముందే తెలంగాణతో ఏపీ చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేదే కాదన్నారు. ఏపీ ప్రభుత్వ వైఖరి బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారిందన్నారు. చర్చల ద్వారానే నీటి వివాదాల పరిష్కారమవుతాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రుల స్థాయిలో చాలా అంశాలపై చర్చించామన్నారు. నీళ్ల పంచాయితీపై జూలై 6, 7 తేదీల్లో మళ్లీ ఢిల్లీకి వెళ్తానని రేవంత్ అన్నారు. ఇక బీఆర్ఎస్‌పైనా విమర్శలు గుప్పించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల్లో గెలుపు కోసం గోదావరి నీటిపై రాజకీయం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. అధికారం పోయిన అసహనంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కాళేశ్వరానికి సంబంధం లేదన్నారు. తెలంగాణకు కేసీఆర్, హరీష్‌రావు అన్యాయం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం పూర్తి కావాలంటే రూ.2 లక్షల కోట్లు కావాలన్నారు రేవంత్. ఇప్పటి వరకు రూ.98వేల 902 కోట్ల బిల్లులు చెల్లించామని.. ఇంకా బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు.

# పార్టీలకు జూబ్లీ పరీక్ష

**హైదరాబాద్, జూన్27 ( వెలుతురు):**




తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్ఠాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. – మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికి టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. – బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి. తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు. అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఎంఐఎం పాత్ర, సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపిక ఫలితాన్ని శాసిస్తాయి. అక్టోబర్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## ఆర్ ఆర్ ఆర్ కు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, జూన్27 ( వెలుతురు):**

హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ) ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ సూపర్ గేమ్ ఛేంజర్‌గా ఈ ప్రాజెక్టును భావిస్తున్నారు. మొత్తం 350 కి.మీ రహదారిని రెండు భాగాలుగా నిరిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం పనులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. టెండర్లు ఆహ్వానించారు. తాజాగా దక్షిణ భాగపై కీలక అప్డేట్ వచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ ప్రతిపాదనలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రోడ్లు, భవనాల విభాగం రూపొందించిన మూడు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత, చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలోమీటర్ల పొడవైన ఎలైన్‌మెంట్‌కు తుది ఆమోదం లభించింది. మంత్రివర్గం ఆమోదించిన దక్షిణ భాగం ఎలైన్‌మెంట్ చౌటుప్పల్ ( ఉమ్మడి నల్గొండ జిల్లా) వద్ద ప్రారంభమై, వివిధ ప్రాంతాల గుండా ప్రయాణించి సంగారెడ్డి జిల్లాలో ముగుస్తుంది. ఈ మార్గం అనేక మండలాలను, గ్రామాలను కలుపుతూ వెళ్తుంది. ఇది భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ఉత్తర భాగం ఎలైన్‌మెంట్‌కు ఇప్పటికే ఆమోదం లభించింది. ఇప్పుడు దక్షిణ భాగానికి కూడా గ్రీన్ సిగ్నల్ రావడంతో ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్ మరింత వేగవంతం కానుంది. తదుపరి చర్యలుగా భూసేకరణ ప్రక్రియ, %ణ్మా=% తయారీ, నిధుల సమీకరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందడంతో పాటు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్ నగరం చుట్టూ రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి రీజనల్ రింగ్ రోడ్డు ఒక కీలక ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాలను కలుపుతూ, వివిధ జాతీయ రహదారులను అనుసంధానిస్తుంది. రీజినల్ రింగు రోడ్డు నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ గుండా వెళ్లకుండానే వివిధ ప్రాంతాల మధ్య ప్రయాణించడం సాధ్యమవుతుంది. ఇది ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. నగరంలోకి వచ్చే భారీ వాహనాల సంఖ్య తగ్గుతుంది, తద్వారా నగరం లోపల ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. రింగ్ రోడ్డు వెంట కొత్త పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల ఏర్పాటుకు అవకాశం లభిస్తుంది.

# ఫోన్ ట్యాపింగ్ గుట్టు విప్పేసారా...

**హైదరాబాద్, జూన్27 ( వెలుతురు):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితులైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుల వాంగ్మూలాలు దర్యాప్తును మరింత ఆసక్తికరంగా మార్చాయి. తాజాగా విచారణలో ప్రణీత్‌రావు అసలు గుట్టు విప్పారు. ప్రణీత్ రావు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, 2018 నుంచే తెలంగాణలో రాజకీయ నాయకులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. నాలుగేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఫోన్లు ట్యాప్ చేయబడ్డాయి. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన నిఘా కార్యకలాపాల తీవ్రతను సూచిస్తుంది. ఈ విషయం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది, ఎందుకంటే ఇది గోప్యతా హక్కుల ఉల్లంఘనతో పాటు, రాజకీయ దురుద్దేశాలను సూచిస్తుంది. ప్రణీత్ రావు వెల్లడించిన మరో కీలక అంశం ఏమిటంటే, ట్యాప్ చేసిన ఫోన్ సంభాషణల డేటాను పెన్ డ్రైవ్‌లో కాపీ చేసి ప్రభాకర్ రావుకు అందించినట్లు తెలిపాడు. ఈ డేటా ఎవరికి చేరిందనే విషయంపై ప్రణీత్ రావు తనకు తెలియదని చెప్పడం దర్యాప్తులో కొత్త సందిగ్ధతను సృష్టించింది. ఈ పెన్ డ్రైవ్ ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దాని ద్వారా ఎలాంటి సమాచారం ఉపయోగించబడింది అనే ప్రశ్నలు ఇప్పుడు సిట్ దర్యాప్తు దృష్టిలో కీలకంగా మారాయి. ప్రత్యేక దర్యాప్తు




బృందం (సిట్) ప్రణీత్ రావు మరియు ప్రభాకర్ రావులను విడివిగా విచారిస్తోంది. ప్రణీత్ రావు తన చర్యలన్నీ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే జరిగాయని చెబుతుండగా, ప్రభాకర్ రావు తాను ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, అన్నీ అప్పటి డీజీపీ సూచనల మేరకే జరిగాయని వాదిస్తున్నాడు. ఈ విరుద్ధమైన వాంగ్మూలాలు దర్యాప్తును మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. సిట్ ఇప్పుడు ఈ డేటా బదిలీ గొలుసు ఎక్కడిదాకా వెళ్లిందనే దానిపై దృష్టి సారించింది. ఈ కేసు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చను రేపుతోంది. కొందరు రాజకీయ నాయకులు, ముఖ్యంగా బీజేపీ నేత బండి సంజయ్, ఈ ట్యాపింగ్ వ్యవహారం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు. అయితే, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఆరోపణలను రాజకీయ కుట్రగా చిత్రీకరిస్తూ, దర్యాప్తును ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ రాజకీయ ఒత్తిళ్లు సిట్ దర్యాప్తును మరింత సవాలుగా మార్చాయి. సిట్ దర్యాప్తు ఇప్పుడు పెన్ డ్రైవ్ గమనాన్ని గుర్తించడంపై కేంద్రీకరించింది. ఈ డేటా ఎవరి చేతుల్లోకి వెళ్లింది, దానిని ఎలా ఉపయోగించారు అనే విషయాలు ఈ కేసు యొక్క తదుపరి దశను నిర్ణయిస్తాయి. అదనంగా, రివ్యూ కమిటీ నుంచి అనుమతులు ఎలా పొందారు, మావోయిస్టు ముసుగులో ఎలా ట్యాపింగ్ జరిగింది అనే అంశాలపై కూడా సిట్ ఆరా తీస్తోంది. ఈ కేసు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు లేదా రాజకీయ నాయకుల వరకు చేరే అవకాశం ఉంది, ఇది రాజకీయ రంగంలో మరింత గందరగోళాన్ని సృష్టించవచ్చు.

# నీరసపడిన అధికార పార్టీ సోషల్ మీడియా

**హైదరాబాద్, జూన్27 ( వెలుతురు):**

2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉత్సాహభరితంగా కనిపించాయి. ఎన్నికల్లో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. డిజిటల్ యుగంలో పార్టీల గెలుపు ఓటములు, పథకాల అమలు, ఇతర అంశాలన్నీ సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు చేరుతున్నాయి. దీంతో నేతల పనితీరుకు సోషల్ మీడియా కొలమానంగా మారింది. 2023 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు, బీఆర్ఎస్ ఓటమికి సోషల్ మీడియా కీలక పాత్ర పోసించింది. అయితే ఇప్పుడు అధికార కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనపడింది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికలకు ముందు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికలు అత్యంత చురుకుగా, ఉత్సాహభరితంగా కనిపించాయి. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో, కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు, ప్రజల సమస్యలను హైలైట్ చేయడం, పార్టీ హామీలను ప్రచారం చేయడంలో నిరంతరం కృషి చేశాయి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, సోషల్ మీడియా వారియర్స్ నిమిషం నిమిషం కొత్త వ్యూహాలతో ప్రత్యర్థి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పై దాడి చేశారు. ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్), ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో వీడియోలు, మీమ్స్, గ్రాఫిక్స్, లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలతో నేరుగా సంబంధం ఏర్పరచుకున్నారు. ఈ కాలంలో, సోషల్ మీడియా యాక్టివిస్టులు పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి, ఎన్నికల విజయంలో కీలక పాత్ర పోషించారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, సోషల్ మీడియా వేదికల ఉత్సాహంలో మార్పు కనిపిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత, సోషల్ మీడియా ద్వారా ప్రజలతో సంబంధం కొనసాగించడంలో కొంత నీరసం కనిపిస్తోంది. ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉండగా చూపిన చొరవ, ప్రభుత్వంలోకి వచ్చాక కొంత తగ్గినట్లు ఎక్స్‌లో కొన్ని పోస్టులు సూచిస్తున్నాయి. ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంలో సోషల్ మీడియా బృందాలు కొంత వెనుకబడినట్లు విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండగా, కాంగ్రెస్ ఈ విషయంలో వ్యూహాత్మకంగా స్పందించడంలో వెనుకబడినట్లు కనిపిస్తోంది. ఎన్నికల విజయంలో సోషల్ మీడియా వారియర్స్ శ్రమ అపారమైనది. వీరు గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు పార్టీ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. అయితే, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటుతున్నా, ఈ కార్యకర్తలకు తగిన గుర్తింపు, పదవులు లభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కార్యకర్తలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిద్రాహారాలు మాని పనిచేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కృషిని పార్టీ నాయకత్వం గుర్తించడం లేదనే ఆవేదన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది పార్టీలో అంతర్గత అసంతృప్తిని పెంచే అవకాశం ఉంది. ప్రభుత్వంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వ్యూహం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కంటే భిన్నంగా ఉండాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా కీలకం. ఉదాహరణకు, ఆరు గ్యారంటీల అమలు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయవచ్చు. అయితే, ప్రస్తుతం ఈ దిశలో చురుకైన ప్రయత్నాలు కొరవడినట్లు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్‌పర్సన్ సుప్రియా శ్రీనాటే నాయకత్వంలో ప్లాట్‌ఫారమ్‌లు



బలోపేతమైనప్పటికీ, రాష్ట్ర స్థాయిలో ఇదే స్థాయి చురుకుదనం కనిపించడం లేదుసోషల్ మీడియా కార్యకర్తలకు పదవులు, గుర్తింపు ఇవ్వడం కేవలం వ్యక్తిగత ప్రయోజనం కోసం మాత్రమే కాదు, పార్టీని బలోపేతం చేయడానికి కూడా అవసరం. ఈ కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు పార్టీ సందేశాన్ని అందించగల సామర్థ్యం కలిగి ఉన్నారు. వీరికి తగిన ప్రోత్సాహం, బాధ్యతలు అప్పగించడం ద్వారా సోషల్ మీడియా బందాలు మరింత ఉత్సాహంగా పనిచేస్తాయి. సోషల్ మీడియా కమిటీలలో బాధ్యతలు ఇస్తే, ఇది ఇతర కార్యకర్తలకు స్ఫూర్తిగా ఉంటుంది. గుర్తింపు లేని కార్యకర్తలలో నిరాశ పెరిగితే, భవిష్యత్ ఎన్నికలలో సోషల్ మీడియా శక్తి బలహీనపడే ప్రమాదం ఉంది.

### భవిష్యత్ వ్యూహం..

తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా బృందాలు భవిష్యత్తులో మరింత చురుకుగా మారాలంటే, కొన్ని కీలక చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ విజయాల ప్రచారం: సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఆకర్షణీయమైన వీడియోలు, గ్రాఫిక్స్ ద్వారా ప్రజలకు చేరవేయాలి. కార్యకర్తల ప్రోత్సాహం: సోషల్ మీడియా కార్యకర్తలకు రాష్ట్ర స్థాయిలో కమిటీలలో బాధ్యతలు, గుర్తింపు ఇవ్వడం ద్వారా వారి ఉత్సాహాన్ని పెంచాలి. ప్రత్యర్థులకు సమాధానం: బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దాడులకు వాస్తవాలతో, వ్యూహాత్మకంగా స్పందించాలి. స్థానిక సమస్యలపై దృష్టి: గ్రామీణ స్థాయిలో ప్రజల సమస్యలను సోషల్ మీడియా ద్వారా హైలైట్ చేసి, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రచారం చేయాలి. ఎన్నికల ముందు ఎట్ల ఉండే కాంగ్రెస్ సోషల్ మీడియా ఎన్నికల తరువాత ఎట్లా ఉంది కాంగ్రెస్ సోషల్ మీడియా .

# పార్టీపై బిగిస్తున్న రేవంత్ పట్టు

**హైదరాబాద్, జూన్27 ( వెలుతురు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమంగా పార్టీపైన పట్టుబిగించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ కు ఎవరూ శత్రువులుండరు. ఆ పార్టీ నేతలే. ఇది ఇప్పుడు మొదలయింది కాదు. దేశంలో ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా లేకపోయినా పైకి పార్టీ లేచే కొద్దీ కిందకు లాగే వాళ్లు ఎక్కువ మంది ఉంటారు. అందుకే చాలా మంది చాలా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ప్రత్యర్థి పార్టీల నేతల కంటే సొంత పార్టీ నేతలకే ఎక్కువ భయపడుతుంటారు. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది తమ కారణంగానే నని భావించి తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటారు. ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోతే.. ఎమ్మెల్సీని అడుగుతారు. అదిఇస్తే మంత్రి పదవి సంగతేంటని ప్రశ్నిస్తారు. కుటుంబంలో ఒకరికి టిక్కెట్ ఇచ్చి మంత్రిపదవిని ఇచ్చినా మిగిలిన కుటుంబ సభ్యుల మాటేంటని నిలదీస్తారు. ఇక ఎప్పుడూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయని వారు, వారి వల్ల ఒక్క ఓటు కూడా కాంగ్రెస్ గుర్తుపై వేయించలేని వారు సయితం తమకు పదవులకు కావాలని కోరతారు. కోరడమే కాదు గాంధీభవన్ లో కూర్చుని మరీ డిమాండ్ చేస్తారు. ఏకంగా మీడియా సమావేశం పెట్టి సొంత పార్టీ పైన, ప్రభుత్వంపైన విమర్శలు చేయడానికి కూడా వెనుకాడరు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ పాదయాత్రతో కాంగ్రెస్ సుదీర్ఘకాలం తర్వాత అధికారంలోకి వచ్చినా ఆ విజయం తమవల్లనేనంటూ దప్పాలుకొట్టుకున్న వారు అనేక మంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కూడా అసంతృప్తుల బెడద 2004 ముందు నుంచి ఆయన మరణించేంత వరకూ తప్పలేదు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండటంతో ఇప్పటి వరకూ పార్టీ విషయాలను పెద్దగా పట్టించుకోలేదు. ఆయన ఎక్కువగా పాలనపైనే ఫోకస్ పెట్టారు. మంత్రి వర్గ విస్తరణ కూడా పూర్తి కావడంతో పాటు స్థానికసంస్థల ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. నియోజకవర్గ స్థాయి నేతలు కూడా మీసాలు మెలేస్తుండటం, సీనియర్ నేతలపైనా, మంత్రులపైనా విమర్శలు చేస్తుండటంతో రేవంత్ రెడ్డి పార్టీ అధినాయకత్వంతో మట్లాడి క్రమశిక్షణ కమిటిని నియమించుకున్నారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న వారు సయితం తమ ఇలాకాలో సొంత పార్టీ నేతలను విమర్శలు చేయడం కొంత ఇబ్బందిగా మారింది. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న హెచ్చరికలు పెద్దగా పనిచేయడంలేదు కాంగ్రెస్ లో క్రమశిక్షణ



కమిటీ అనేది ఒక బ్రహ్మపదార్థం. 1999లో ఒక ఇన్సిడెంట్ గురించి మాట్లాడుకుందాం. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్. కృష్ణా జిల్లా పర్యటనకు రోడ్డు మార్గాన బయలుదేరి వచ్చారు. జగ్గయ్య పేట అడ్డరోడ్డువద్ద సామినేని ఉదయభాను అనుచరులు మరొక కాంగ్రెస్ నేతను చితక బాదారు. ఆ నేత వైఎస్ కారులో ఉన్నా సరే కారు అద్దాలు బద్దలు కొట్టి బయటకు లాగి కొట్టారు. వెంటనే నందిగామలోని వసంత నాగేశ్వరరావు ఇంట్లో మీడియా సమావేశం పెట్టిన వైఎస్ సామినేని ఉదయభానును ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఆరు నెలలకు తిరక్కముందే జరిగిన ఎన్నికల్లో ఉదయ భానుకు టిక్కెట్ వచ్చింది. 1999లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా క్రమశిక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. తనకు బాగా సన్నిహితుడైన నాగర్ కర్నూలు ఎంపీ మల్లురవిని క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ గా నియమించారు. ఈ కమిటీ బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు తలొగ్గుతారా? తోకముడుస్తారా? అంటే నవ్వడం మినహా మరొక సమాధానం రాదు. కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ అంటే కోరలు లేని పాము వంటిదని కార్యకర్తల నుంచి నేతల వరకూ అందరికీ తెలుసు. అందుకే ఇప్పుడు ఏర్పడిన క్రమశిక్షణ కమిటీ పార్టీ నేతలపై చర్యలు తీసుకుంటారని భావించడం అత్యాశే అవుతుంది. కొండా మురళిపైనో, మరొకరిపైనో వేటు వేసే ధైర్యం కాదు..కాదు... నిర్ణయం తీసుకునే హక్కు ఈ కమిటీకి లేదనే చెప్పాలి. అందుకే హస్తం పార్టీ అలా ఎప్పుడూ వెలిగిపోతుంది

# 345 పార్టీల తొలగింపు



**న్యూఢిల్లీ, జూన్ 27, ( వెలుతురు)**

కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని 345 పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఈ ప్రక్రియను త్వరలోనే ప్రారంభించబోతున్నట్టు ఎన్నికల సంఘం పేర్కొంది.కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సంఘం నుంచి రాజకీయ పార్టీగా గుర్తింపు పొంది..2019 నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన ఎలాంటి ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను.. రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఇలా గత ఆరేళ్లుగా ఏ ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయకుండా, ఎన్నికల సంఘం ముఖ్యమైన షరతును నెరవేర్చడంలో 345 రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఈసీ తెలిపింది.పార్టీలు గత కొంత కాలంగా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, దేశవ్యాప్తంగా ఎక్కడా తమ కార్యాలయాలను కూడా జరపలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే సదరు పార్టీలను రాజకీయ పార్టీల జాబితా నుంచి తొలగించే అంశంపై నిర్ణయం తీసుకోనున్నా తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 2,800కు పైగా గుర్తింపు లేని పార్టీలు ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ అయ్యి ఉన్నాయని ఈసీ పేర్కొంది. వీటిని తొలగించే ప్రక్రియను త్వరలోనే ప్రారంభించనున్నట్టు ఈసీ తెలిపింది.ఓటరు జాబితాలో అక్రమంగా చేరిన వారు, విదేశాల నుంచి వలస వచ్చిన వారు, మరణించినవారి పేర్లు తొలగించడానికి కొత్తగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ప్రారంభించింది ఈ నేపథ్యంలో, ఓటుగా నమోదు కావాలంటే పుట్టిన తేదీ, జన్మించిన ప్రదేశాన్ని రుజువు చేసే ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ చర్యలు భారత పౌరసత్వ చట్టం, 1955లో పేర్కొన్న నిబంధనల ఆధారంగా తీసుకున్నవిగా ఈసీ స్పష్టం చేసింది. ఈసీ తెలిపిన ప్రకారం, గతంలో ఇంటెన్సివ్ రివిజన్ చివరిసారిగా 2003లో జరిగింది. అయితే, అప్పటి నుంచి దేశంలో పెద్ద ఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త ఓటర్లు వచ్చారు, చాలా మంది వలసబాటపట్టారు. కొందరి మరణాలు అధికారికంగా నమోదు కాలేదు. కొన్ని చోట్ల అక్రమ వలసదారులు ఓటర్ల జాబితాలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి ఇంటెన్సివ్ రివిజన్ ప్రాధాన్యత పెరిగింది. ఇది కేవలం ఓటర్ల జాబితా పరిశుద్ధతకే కాకుండా, ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచే మార్గంగా కూడా కనిపిస్తోంది.

# సైకిల్ యాత్రికుడి భారతదేశ యాత్ర గుంటూరులో ప్రవేశం....

**- కడప నుంచి కాశ్మీర్ దాకా సైకిల్ యాత్ర దిగ్విజయంగా జరగాలి...**




**అమరావతి జూన్ 27, ( వెలుతురు)**

పచ్చని భూమిని కాపాడుకుంటూ చెట్లని చిన్ననాటి నుంచే నాటుతూ వాతావరణం లో కాలుష్యాన్ని నిర్మూలించాలని కడప జిల్లాకు చెందిన కోటా కార్తీక్ అనే డిగ్రీ చదివే విద్యార్థి మరియు సైకిల్ పై భారతదేశ యాత్రలో భాగంగా గుంటూరు వచ్చారు. సేవ్ ఎర్త్ సేవ్ ట్రీస్ భూమిని కాపాడుకుందాం – చెట్లని నాటుదాం అనే కార్యక్రమం స్ఫూర్తితో దారిలో చెట్లు నాటుతూ కాలుష్య రహిత భారతదేశం నిర్మాణం జరగాలని ఆయన కాంక్షిస్తూ దేశ పర్యటనలో భాగంగా గుంటూరు వచ్చిన సందర్భంలో తెదేపా నేత, బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ ని కలిశారు. బ్రాహ్మణ చైతన్య వేదిక, చాణిక్య ఫ్రెండ్ సర్కిల్ వారు సైకిల్ యాత్రకు సంఘీభావం తెలియజేశారు. అతనికి భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆయన్ను గుంటూరు నుంచి సిరిపురపు శ్రీధర్ జెండా ఊపి అతని యాత్రను తిరిగి ప్రారంభం చేశారు. సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నేటి యువతకు కార్తీక్ స్ఫూర్తిగా నిలవాలని చిన్న వయసులోనే భూమిని కాపాడటం చెట్లను నాటాలి కాలుష్యాన్ని తగ్గించాలి అనే ఉద్దేశం యువకుల్లా రావడం అభినందన్న దగ్గ విషయమని, నేటి యువకులు చదువులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలతో పాటు భూమ్మీద సామాజిక సమతుల్యత ఎలా చేయాలి అనేది కూడా గ్రహించాలని , ఈ యువకునికి సోషల్ మీడియాలో దాదాపు రెండు లక్షల మంది ఫాలోయర్స్ ఉన్నారని, ఈ యువకుడు కడప నుంచి కాశ్మీర్ వరకు జరిపే ప్రయాణం దిగ్విజయంగా జరగాలని ప్రతి గ్రామం పట్టణం నగరాల్లో ఈ యువకుడికి సంఘీభావం తెలియజేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుమూరు ఫణి, ఎండపల్లి శబరి, ఫణి, నాగరాజు, వడ్లమూడి రాజా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఊయల కార్యక్రమం.

**కరీంనగర్, జూన్ 27, ( వెలుతురు)**

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి బ్రెయిన్ చైల్డ్‌గా.. చిన్నారుల కోసం ప్రారంభమైన ఆ పథకమే ఊయల. కరీంనగర్ మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రిలో ఈ ఊయల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు అధికారులు. ఎవరైనా అనాథలుగా దొరికినా.. తమకు పిల్లలు వద్దనుకున్నా వారు పిల్లలను తీసుకొచ్చి ఈ ఊయలలో వేయొచ్చని తెలిపారు. అలా వదిలి వెళ్లిన చిన్నారుల బాగోగులు, కావాల్సిన వైద్య సదుపాయం అందించి, చైల్డ్ హోం ద్వారా చూసేలా ఊయల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం ఓ మూడేళ్ల వికలాంగురాలైన అమ్మాయిని మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఊయలలో వదిలివెళ్లారు. ఊయల కార్యక్రమం ప్రారంభం అయ్యాక ఇదే మొదటి కేసు. పురిటిలోని పిల్లలను మాత్రమే ఉద్దేశించిన ఊయలలో మూడేళ్ల అమ్మాయిని వదిలేసినా అధికారులు అదే ట్రీట్మెంట్ ఇచ్చి ఆమెకు చైల్డ్ హోంలో ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారు. ఆలా వేసిన పిల్లల బాగోగులను అధికారులే చూసుకుంటున్నారు. పెరిగిన తరువాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇస్తున్నారు.ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి ఎరుక అన్నట్టు.. ఏ తల్లిదండ్రులు కన్నారో తెలియకుండానే.. తల్లి పాలకు కూడా నోచుకోని పసిబిడ్డలకు జీవితాన్నిచ్చే ఈ ఊయల ఇప్పుడు అందరి మన్ననలందుకుంటోంది. అంతే కాకుండా ఎంతో మంది చిన్నారులను అనాదలు కాకుండా కాపాడుతూ.. పునర్జన్మనిస్తుంది.

# కమలంలో కాళేశ్వరం లొల్లి...

**కరీంనగర్, జూన్ 27, ( వెలుతురు)**



తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు "ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు"గా, దీని రూపకల్పన, అమలు ఒక ఇంజినీరింగ్ అద్భుతమని బీఆర్ఎస్ చెబుతోంది. కానీ, ప్రతిపక్షాలు ఈ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అని, ప్రాజెక్టు నిర్మాణం అంతా లోపభూయిష్టంగా అభివర్ణిస్తున్నాయి. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలు ఆ పార్టీనే గందరగోళంలోకి నెడుతున్నాయి. ఈ ప్రాజెక్టుపై నేతల మాటల వల్ల అసలు ఈ ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కాళేశ్వరంకు అనుకూలమా, వ్యతిరేకమా అన్న చర్చ కమలం పార్టీలో నడుస్తోంది. అయితే, ఈ గందరగోళానికి తెరదించేందుకు కమలం పార్టీ సీనియర్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే, ఈ గందరగోళానికి కారణం ఏంటి, ఆ తర్వాత డ్యామేజ్ కంట్రోల్‌కు నేతలు చేస్తున్న ప్రయత్నాలు ఏంటో ఈ కథనం పూర్తిగా చదివితే అర్థం అవుతుంది.కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. బీఆర్ఎస్ హయాంలో తొలి ఆర్థిక మంత్రిగా కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆర్థిక అనుమతులు ఇచ్చిన ఈటల రాజేందర్ ఈ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన నాటి నుండి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన చేసిన వ్యాఖ్యలు అటు పార్టీలోనూ, తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. కాళేశ్వరం ప్రాజెక్టును ఆయన పూర్తిగా తప్పుబట్టకుండా కొన్ని అంశాలనే వ్యతిరేకిస్తూ మాట్లాడటం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ దశలో ఆయన గులాబీ పార్టీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. ఆ అనుభవంతో ఈటల ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే కానీ, నిర్మాణపరంగా లోపాలు జరిగాయని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తప్పు పట్టేది కాదని, గోదావరి నీళ్లను తెలంగాణకు మళ్లించడం మంచిదని చెప్పారు.అయితే, నిర్మాణం మాత్రం లోపభూయిష్టంగా జరిగిందని, అవినీతి చోటుచేసుకుందని, ఇది దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొన్ని పంపుహౌస్‌లు నీట మునిగాయని, ఇది సాంకేతిక లోపంగా ఈటల అభివర్ణించారు. అయితే, ప్రాజెక్టుపై ఆయనకు ఉన్న అవగాహన, రైతుల సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాఖ్యలు చేశారని ఈటల మద్దతుదారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు మొత్తాన్ని వ్యతిరేకిస్తే రైతుల వ్యతిరేకంగా తన వ్యాఖ్యలు మారే అవకాశం ఉందన్న ఆలోచనతో ఆయన జాగ్రత్తగా కాళేశ్వరంపై స్పందించారని చెబుతున్నారు.కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సహా ఇతర కీలక నేతలు మాత్రం తప్పుబడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కేసీఆర్ ఏటీఎం గా మారిందని, వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని బండి సంజయ్ విమర్శిస్తున్నారు. ఇదో మోసపూరిత ప్రాజెక్టు అని, అడుగంటిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, దీనికి నికర జలాలు లేవని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్న కారణంగానే ప్రాజెక్టుకు సంబంధించిన పంపుహౌస్‌లు మునిగిపోయాయని బండి సంజయ్ చెప్పారు.ఈ అక్రమాలపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, సీబీఐ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు శాపంగా ఆయన అభివర్ణించారు. ఇదే రీతిలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వంటి కీలక నేతలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ అవినీతికి, పాలనా తీరుకు ఈ ప్రాజెక్టును చూపించే లక్ష్యంతో పనిచేస్తున్నారు.గత ప్రభుత్వంలో పని చేసిన సీనియర్ లీడర్ ఈటల రాజేందర్, ప్రస్తుతం బీజేపీలో కీలక నేత. ఈటల చెప్పినట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు మంచిదే కానీ, నిర్మాణ లోపాలు, అవినీతి జరిగిందని చెప్పాలా, లేక ప్రాజెక్టు డిజైన్, రూపకల్పన అంతా తప్పని బండి సంజయ్ చెప్పిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవాలా అని కమలం నేతలు తలలు పట్టుకుంటున్నారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుపై పార్టీ స్టాండ్ ఏంటన్న చర్చ కమలం పార్టీలో జరుగుతోంది. బీజేపీలో ఉంటే బీజేపీ స్టాండ్ మాట్లాడాలి తప్ప, వ్యక్తిగతం అంటూ ఏం ఉండదని బండి సంజయ్ నర్మగర్భంగా ఈటలను టార్గెట్ చేస్తూ మాట్లాడారన్న చర్చ పార్టీలో సాగుతోంది.తాము కేంద్ర మంత్రులు అయినా, పార్టీ అధ్యక్షులైనా తమ స్టాండ్ ఏదీ మారదని, కాళేశ్వరంపై మోదీ చెప్పిన స్టాండే తమదని బండి చెప్పడం ఈటల వ్యాఖ్యలను ఖండించడమేనని చెబుతున్నారు. అయితే, దీనిపై ఈటల నేరుగా స్పందించకపోయినా ప్రాజెక్టు ఉద్దేశం మంచిదే అయినా, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని, అవినీతి జరిగిందని తన వైఖరిని సమర్థించుకున్నారుఅయితే, ఈటల, బండి సంజయ్ వ్యాఖ్యలతో బీజేపీలో కొంత గందరగోళం ఏర్పడింది. అయితే, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలు డ్యామేజ్ కంట్రోల్‌కు ప్రయత్నాలు ప్రారంభించారు.

ఈటల వ్యాఖ్యలు చేసిన వెంటనే బండి సంజయ్ పార్టీ స్టాండ్ ఇదేనంటూ చెబుతూ, ప్రధాని మోదీ కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు ఏటీఎం గా మారిందన్న వ్యాఖ్యలను గుర్తు చేశారు. మోదీ చెప్పిన మాటే పార్టీ లైన్ అని గందరగోళానికి తెరవేసే ప్రయత్నం చేశారు. అయితే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నేరుగా స్పందించకపోయినా కాళేశ్వరం రాష్ట్రానికి నష్టం జరిగిందని పలు సందర్భాల్లో పార్టీ వైఖరిని వెల్లడించారు. పార్టీలో ఒకే స్వరం ఉండాలన్న ఉద్దేశంతో బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించినట్లు కమలం నేతలు చెబుతున్నారు.కమలం నేతల భిన్న వైఖరులు ఇదే రీతిలో చాలా విషయాల్లో బయటపడింది. దీంతో అటు పార్టీ క్యాడర్‌తో పాటు ప్రజల్లో కూడా బీజేపీ స్టాండ్ ఏంటన్న చర్చకు దారితీసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అయితే, పార్టీ నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు మాట్లాడకుండా, పార్టీ నిర్ణయాల మేరకే మాట్లాడాలన్న సంకేతాలను అధిష్టానం త్వరలోనే గట్టిగా పంపే అవకాశం ఉందని ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు.

# అదిలాబాద్‌లో అదిగో పులి

**అదిలాబాద్, జూన్ 27, ( వెలుతురు)**



ఆదిలాబాద్ జిల్లా బోథ్ అడవుల్లో పెద్దపులి మరోసారి ప్రవేశించింది. తాజాగా బోథ్ మండలంలోని నారాయణ్ పూర్, రఘునాథ్ పూర్ అటవీ ప్రాంతంలో అటవి ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పెద్దపులి కదలికలు కనిపించాయి. రుతుపవనాల రాకతో తోడు వెతుక్కుంటూ మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అభయారణ్యానికి పులులు వస్తున్నాయి. భీంపూర్, డెడ్రా, తలమడుగు, ఘన్‌పూర్, నిగిని, మర్లపెల్లి అడవుల మీదుగా బోథ్, సారంగపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో పెద్దపులి ప్రవేశించినట్లు అధికారులు భావిస్తున్నారు.తాజాగా బోథ్, సారంగాపూర్ మండలాల సరిహద్దు అటవీ ప్రాంతంలో అమర్చిన కెమెరాలలో పులి కదలికలు గుర్తించినట్లు బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు. ఈ విషయమై బోథ్ అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ ను %ఖువెజూ% దేశం ఫోన్ ద్వారా వివరణ కోరగా.. ఆయన పలు విషయాలు వెల్లడించారు. పులి సంచారం వస్తవేమేనన్నారు. అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాలో పులి సంచరిస్తున్నట్లు కనిపించిందన్నారు. అటవీ ప్రాంతంలో మూడు రోజులుగా పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం పులి అడవిలోనే సంచరిస్తుందని,జనసంచారం ఉండే ప్రాంతాలకు రావడం లేదని కాబట్టి అటవీ సమీప గ్రామాలలో ఉండే జనాలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కానీ అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో అడవిలోకి వెళ్ళకూడదని హెచ్చరిస్తున్నారు అటవీ అధికారులు.బోథ్ మండలానికి దక్షిణాన ఉన్న అటవి ప్రాంతం 1,600 హెక్టార్లలో దట్టంగా విస్తరించి ఉంది. పులి ఆహారానికి సరిపడా సాధు జంతువులు అడవిలో సమృద్ధిగా ఉండడంతో ప్రస్తుతం బోథ్ అటవీ ప్రాంతం పులి నివాసానికి ఆమోదయోగ్యంగా ఉంది. దీంతో ఎలాంటి ఆటంకాలు కలగకపోతే మరి కొన్ని రోజుల పాటు పులి బోథ్ అడవుల్లోనే సంచరించే అవకాశం ఉంది. గడిచిన సంవత్సర కాలంలో బోథ్ అడవుల్లో పులి సంచారం ఇది రెండోసారి. గత సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాలాలో బోథ్ అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల పాటు తిరిగిన జానీ పెద్దపులి తర్వాత సారంగాపూర్, భైంసా అటవీ ప్రాంతంలో సంచరించి చివరికి కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశంచింది. అక్కడ నుంచి ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మీదుగా మహారాష్ట్రలో ప్రవేశించి మళ్ళీ కాగజ్ నగర్ కారిడార్‌లో ప్రవేశించింది. సాధారణంగా కేవలం తోడు కోసం మాత్రమే ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పులులు వలస వెళ్తాయి. తిప్పేశ్వర్ అభయారణ్యంలో ఉండే పులులు తోడు కోసం కవ్వాల్ అభయారణ్యానికి వలస వెళ్లడం సాధారణమే. తిప్పేశ్వర్ నుంచి కవ్వాల్‌కు వెళ్లడానికి పులులు పెన్ గంగా నదిని దాటి జిల్లాలోని భీంపూర్, తాంసీ, తలమడుగు మీదుగా బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా అడవులలో ప్రవేశిస్తాయి. అక్కడి నుంచి బోథ్, మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతం గుండా నిగిని, మర్లపెల్లి అడవుల్లో వస్తాయి. ఆపై బోథ్, సారంగాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో ప్రవేశించి అక్కడి నుంచి సారంగపూర్, మామడ అడవిగుండా ప్రయాణిస్తాయి. అలా కవ్వాల్ అభయారణ్యానికి చేరుకోవడం సహజంగా జరుగుతోంది. ప్రతి ఏడాది ఈ మార్గంగుండానే పులులు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశించడానికి ప్రయత్నిస్తు ఉంటాయి.ప్రతి ఏడాది తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులులు ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నా అటవీ శాఖ నుంచి కనీస స్పందన ఎందుకు ఉండడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నాయి. గత దశబ్ధ కాలంలో ప్రతి ఏడాది పులులు వస్తున్నప్పటికి జాతీయ రహదారి దాటి మామడ అటవీ ప్రాంతంలో పులులు ప్రవేశించిన దాఖలాలు లేవు. గత ఏడాది ఎట్టకేలకు పులులు కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రవేశించిన అక్కడ పులి ఎక్కువ రోజులు ఉండలేకపోయింది. తోడే లక్ష్యంగా వలస వస్తున్న పులుల కోసం ఆడ పులులను కవ్వాల్ టైగర్ రిజర్వ్ అటవీ ప్రాంతంలో తీసుకుని వస్తే వలస వస్తున్న పులులు ఆగుతాయి. దీంతో కవ్వాల్ అటవీ ప్రాంతంలో పులుల ఆవాసం మొదలై పులుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. అయినా అటవీశాఖ ఆవైపు ఎందుకు ఆలోచించడం లేదనేది చాలా మంది ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుతం బోథ్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులి కవ్వాల్ అటవీ ప్రాంతంలోకి చేరి అక్కడే ఉండిపోయేలా చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# కరాచీ టూ ఇండియా... వయా దుబాయ్...

**ముంబై, జూన్ 27, ( వెలుతురు)**

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను UAE-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# భక్తిరసాన్ని ఈ తరానికి పంచిన కన్నప్ప



## నటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం

మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మరోస్థాయికి వెళు తుంది.కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత ప్రదర్శించాడు.




ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగే పండగ

## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ

'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్టర్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు.ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.




## రూట్ మార్చిన రామ్ పోతినేని

టాలీవుడ్ ట్రెండ్ మారింది. లవ్ స్టోరీస్, యాక్షన్ ఎపిసోడ్లను పక్కకు పెట్టి హారర్, మైథాలజీ, సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాల వైపుగా అడుగులేస్తోంది. హనుమాన్, విరూపాక్ష, పొలిమేర, కల్కి చిత్రాలను ఆడియన్స్ కొత్తగా ఫీలై హిట్స్ ఇవ్వడంతో వీటిపై నిర్మాతలు, దర్శకులు దృష్టి పెడుతున్నారు. ఇక ఇండస్ట్రీలో ఏది నడిస్తే అదే ఫాలో అవ్వాల్సిన పరిస్థితి హీరోలది. ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోతున్నారు. చిరంజీవి విశ్వంభర, ప్రభాస్.. నిఖిల్ స్వయంభు, తారక్- త్రివిక్రమ్ కథలు సోషియో ఫాటసీ అండ్ మైథాలజీ రిలేటెడ్ ఫిల్మ్స్ చేస్తున్నారు. మైథాలజీ మాత్రమే కాదు సూపర్ నేచురల్ థ్రిల్లర్ చిత్రాలకు సై అంటున్నారు హీరోస్. ముఖ్యంగా బ్లాక్ మ్యాజిక్, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్టులపై ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. ఇప్పుడు ఈ జోనర్‌లోకి ఎంటర్ కాబోతున్నారు రామ్ పోతినేని. మాస్ ఇమేజ్ కోసం పరుగులెత్తి యూ టర్న్ తీసుకున్న రామ్ ఇప్పుడు అతీంద్రియ శక్తుల కాన్సెప్ట్ కథతో రాబోతున్నాడట. ఈ కథ ఫస్ట్ రానా నుండి చైతూ ఆపై రామ్ దగ్గరకు వచ్చినట్లు తెలుస్తోంది. కిశోర్ అనే కొత్త దర్శకుడి ఛాన్స్ ఇస్తున్నాడట రామ్. ఈ సినిమాను ఆర్కా మీడియా నిర్మిస్తుండగా రానా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించబోతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆంధ్రా కింగ్ తాలూకాతో బిజీగా ఉన్న ఈ ఎనర్జటిక్ స్టార్ ఈ ఇయర్‌ఎండింగ్ నుండి ఈ ప్రాజెక్టును పట్టలెక్కించనున్నాడని టాక్. మొత్తానికి టాలీవుడ్ మారుతోంది. రొటీన్ మాస్ కథలను పక్కనపెట్టి విభిన్న కథలతో సినిమాలు చేసేందుకు కుర్ర హీరోలు ముందుకు వస్తున్నారు. ఇక ప్రేక్షకుల నుండి రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి.

## మా అన్న అదరగొట్టేశాడు

### - మంజు మనోజ్


తన సోదరుడు, నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప'పై తన అభిప్రాయాన్ని తెలియజేశారు నటుడు మంచు మనోజ్.



హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో సినిమా చూసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. ముఖ్యంగా క్లైమాక్స్ సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. 'సినిమా చాలా బాగుంది. నేను అనుకున్న దానికంటే వెయ్యి రెట్లు బాగా వచ్చింది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా మరో స్థాయికి వెళ్తుంది. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా. మీ శ్రమకు తగిన ఫలితం దక్కాలని, పెట్టిన డబ్బు రెట్టింపుగా తిరిగి రావాలని కోరుకుంటున్నా' అని మనోజ్ తెలిపారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలు తనను భావోద్వేగానికి గురిచేశాయన్నారు. తన తండ్రి మోహన్‌బాబు యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' రూపొందింది. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు.

# జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

## విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు





**గుంటూరు,జూన్27( వెలుతురు):**
పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శు క్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷శిసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## కన్యాకుమారిలో కుండపోత వర్షం



**చెన్నై,జూన్27( వెలుతురు):**
తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిట్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం


**- ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన**



**టెల్అవీవ్,జూన్27( వెలుతురు):**
ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెరపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

**- కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా**



**హైదరాబాద్,జూన్27( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

## వ్యక్తిగతంగా జూలై11న హాజరు కండి

- విద్యాశాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

**అమరావతి,జూన్27( వెలుతురు):**
హైకోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. ఎయిడెడ్ విద్యాసంస్థలలో నియామకాలపై విద్యాశాఖ కమిషనర్‌ను వ్యక్తిగత హాజరుకు ఆదేశించింది. అయితే, ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఏళ్ల తరబడి నిలిచి పోయిన నియమకాల విషయంలో విద్యాసంస్థలు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది.. పాఠశాలలలో నియామకాలు చేపట్టాల్సిందిగా మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులను గతంలోనే జారీ చేసింది న్యాయస్థానం.. అయితే, ఈ ఉత్తర్వులను విద్యాశాఖ అమలు చేయని కారణంగా పాఠశాల యాజమాన్యాలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.. విచారణ జరిపిన హైకోర్టు విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాలు జారీ చేసింది.. జులై 11వ తేదీన హైకోర్టు ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు ఇచ్చింది..

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

### లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం



**కోల్‌కతా,జూన్27( వెలుతురు):**
మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు


### సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత



**హైదరాబాద్,జూన్27( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు. సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

## దీపావళి నాటికి టిడ్కో ఇళ్ల అప్పగింత

### - మంత్రి నారాయణ వెల్లడి



**ఒంగోలు,జూన్27( వెలుతురు):**
టిడ్కో ఇళ్లపై లబ్దిదారులకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణశుభవార్త చెప్పారు.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..

## పేద విద్యార్థుల ఆకలి మంటలు

- భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్



**హైదరాబాద్,జూన్27( వెలుతురు):**
ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం ప్టటెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## గుడివాడ కోర్టులో కొడాలి నాని ముందస్తు బెయిల్



**గుడివాడ,జూన్27( వెలుతురు):**
సుదీర్ఘ విరామం తర్వాత గుడివాడలో మాజీమంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రత్యక్షమయ్యాడు. ఓ కేసులో ముందస్తు బెయిల్ కోసం శుక్రవారం) గుడివాడ కోర్టుకు ఆయన హాజరయ్యారు. అయితే.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వస్త్రదుకాణంపై దాడి కేసులో ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్‌కు కొడాలి నాని దరఖాస్తు చేసుకున్నారు. కింద కోర్టులో బెయిల్ తీసుకోవాలన్నహైకోర్టు ఆదేశాలతో ష్యూరిటీ పత్రాలు సమర్పించేందుకు గుడివాడ కోర్టుకు కొడాలి నాని హాజరయ్యారు. ఆ కేసులో బెయిల్‌పై 16 మంది అనుచరులు విడుదలయ్యారు. పోలీస్ కస్టడీలో కొడాలి నాని చెబితేనే దాడి చేసినట్లు పలువురు అనుచరులు అంగీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏడాది తర్వాత గుడివాడలో కొడాలి నాని కనిపించారు. ఆయన రాకతో కోర్టు వద్దకు వైసీపీ శ్రేణులు చేరుకుంటున్నారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com